


## బిజెపి పాలనలో రాజ్యాంగానికి ముప్పు

సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు రాఘవులు

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త



గురువారం 19, డిసెంబర్ 2024 16 పేజీలు






# మౌనంగా.. భరిస్తున్నారు

## మంత్రుల మధ్య నలిగి పోతున్నారు

- జిల్లా ఉన్నతాధికారులకు ప్రొటోకాల్ గండం
- నలుగురు మంత్రుల నడుమ అధికారుల వెతలు
- ఫుడ్‌పార్క్, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, కామన్ మెనూ కార్యక్రమాల్లో సమస్య తేటతెల్లం

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : కరవమంటే కప్పకు కోపం. విడవమంటే పాముకు కోపం అన్నట్లుంది ఖమ్మం జిల్లాలో అధికారుల పరిస్థితి. మంత్రుల పర్యటనలు అంటేనే ఉన్నతాధికారులు తలలు పట్టుకుని అంతుచిక్కని స్థితిలో మదన పడుతున్నారు. ఆ బాధను, ఆ ఆవేదనను పంటికింద బిగువున భరిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు( డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గృహ నిర్మాణ , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఒకరు ఇంచార్జీ మంత్రి (కోమటిరెడ్డి వెంకటరెడ్డి) ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలోనే మరెప్పుడూ లేనంతమంది ముగ్గురు మంత్రులు జిల్లాలో ఉండటంతో వీరి పర్యటనలో జిల్లా ఉన్నతాధికార్యులైన కలెక్టర్, సీపీలకు, పర్యటన వివరాలను మీడియాకు అందించాల్సిన గురుతర బాధ్యత కలిగి ఉన్న జిల్లా పౌరసంబంధాల అధికారి సైతం మంత్రుల పర్యటన ఉన్నప్పుడల్లా ఎట్టు వెళ్లాలో, ఏ మంత్రితో వెళ్లాలో తేల్చుకోలేక మదనపడుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇందుకు గాను ఇటీవల జరిగిన కొన్ని ఘటనలే ఇందుకు చక్కని ఉదాహరణ అని జిల్లాలో చర్చకు తావిస్తోంది.

వివరాలు 2లో..



# హద్దుమీరిన.. ఆక్రమణ



రెండు రాష్ట్రాల సరిహద్దు గ్రామాల్లో " చెరువుచిచ్చు

- ఓ తహసీల్దార్ బరితెగింపు నిర్వాకం!
- పంచాయతీలో ఉన్న ఒక్క చెరువు మాయం!

సత్తుపల్లి, ప్రభాతవార్త

ఆంధ్ర పాలకుల చేతుల్లోంచి స్వరాష్ట్రం సాధించుకోవటానికి దాదాపు 50 ఏళ్లు పట్టగా అదే తరహాలో సరిహద్దుల్లో ఉన్న చెరువుని ఆక్రమించుకున్న ఆంధ్ర వారి చర నుంచి సాధించుకోవటానికి తెలంగాణలోని ఓ గ్రామ వాసులు పడరాని పాట్లు పడుతున్న సంఘటన వెలుగు చూసింది.

2లో..





2వ పేజీలో...

## సమ్మె నేపథ్యంలో మానసిక ఒత్తిడికి గురై హార్ట్ ఎటాక్‌తో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగి

ఖమ్మం, ప్రభాతవార్త

విద్యాశాఖలో సమగ్ర శిక్ష నందు పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు




16వ పేజీలో...

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ఆంగ్లంలో మాట్లాడేందుకు విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి
- విద్యార్థుల్లో భయం, మొహమాటం తొలగించాలి
- వి కెన్ లెర్న్ అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్

## ఇద్దరు పిల్లలతో తల్లి గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నం

భద్రాచలంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తల్లి, ఇద్దరు పిల్లలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : క్షణికావేశంలో విచక్షణ కోల్పోయి తన ఇద్దరి పసిపిల్లలకు గడ్డిమందు తాగించి తల్లి కూడా గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన దుమ్ముగూడెం బుధవారం జరిగింది.

2లో..

# మోనంగా భరిస్తున్నారు..

(మొదటి పేజీ తరువాయి..)

వాస్తవానికి ఇది ఎప్పటినుండో ప్రచారంలో ఉన్నప్పటికీ ఇటీవల కొన్ని కీలకమైన మంత్రుల పర్యటన సందర్భంగా అది మరింత తేటతెల్లం అయింది. జిల్లా అధికారులు తమ మనసులోని ఆవేదనను మోనంగా భరిస్తూ మంత్రుల పర్యట నను విజయవంతం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... బుగ్గపాడు ఫుడ్ పార్క్ ప్రారం భోత్సవంలో గందరగోళం...ఇటీవల సత్తుపల్లి నియోజకవర్గంలోని బుగ్గపాడు ఫుడ్‌పార్క్ ప్రారంభోత్సవం సందర్భంగా చోటు చేసుకున్న అంశం ముగ్గురు మంత్రుల్లో ఒకరిద్దరికి మనసు నొచ్చుకునేలా చేసిందన్న టాక్ వినిపిస్తోంది. సరిగ్గా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభోత్సవం హైదరాబాద్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడిగా ప్రారంభించారు. సరిగ్గా అదే రోజున సత్తుపల్లి నియోజకవర్గంలో ఫుడ్‌పార్క్ ఓపెనింగ్ ఉండటంతో ఐదుగురు మంత్రుల(దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల) పేర్లను ఆహ్వాన పత్రికలో రాసుకుని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి అందరికీ ఆహ్వానాలు పంపారు. తన సొంత ప్రాంతమైన సత్తుపల్లిలో జరిగిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి హాజరుకాలేకపోయారు. అలాగే జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా అదే కార్యక్రమానికి హాజరుకాలేక పోయారు. ఈ కార్యక్రమానికి సంబంధించి రాష్ట్రానికి డిప్యూటీ సీఎంగా ఉన్న తమ నాయకుడు లేకుండా ఎలా ప్రారంభోత్సవం పెట్టుకున్నారని భట్టి అనుచరులు ప్రశ్నిస్తుండగా, జిల్లాలో తన సొంత ప్రాంతంలో జరుగుతున్న ఒక బృహత్తర కార్యక్రమంలో మంత్రి పొంగులేటి లేకుండా ఎలా చేస్తారని శీనన్న కార్యకర్తలు మండిపడుతున్నారు. ఒక ఇంచార్జ్ మంత్రి లేకుండా ఇంత పెద్ద కార్యక్రమం ఎలా పెట్టారంటూ ఆయన మద్దతు దారులు ప్రశ్నిస్తున్నారు.ఇదే తరహాలో మరో రెండు కార్యక్రమాలు...సరిగ్గా ఇదే తరహా మంత్రులు ముగ్గురు, నలుగురు ఉండటంతో జిల్లా కలెక్టర్, సీపీ, డీపీఆర్‌ఓ లకు విధులు, బాధ్యతలు, ప్రోటోకాల్, సెక్యూరిటీ తదితర అంశాలలో కొంత అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని జిల్లాలో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా బుగ్గపాడులో ఎదురైన అనుభవాలే సరిగ్గా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల శంకుస్థాపన కార్యక్రమాల్లోనూ చోటు చేసుకోవడం గమనార్హం. సీనియర్ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలం జింకలతండాలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన చెయ్యగా, సరిగ్గా అదే రోజున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బోనకల్ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి రూరల్ మండలం పొన్నెకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శంకుస్థాపన చేశారు. కానీ కలెక్టర్, సీపీలతో పాటు డీపీఆర్‌ఓ లకు ప్రోటోకాల్, సెక్యూరిటీ, కవరేజీ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ప్రచారం జరుగుతోంది.కామన్ మెనూ కార్యక్రమంలోనూ కామన్‌గా మారిన అదే సమస్యతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రభుత్వ హాస్టళ్ల మెన్యూ రేట్లను పెంచడమే కాకుండా మంత్రులను, ప్రజాప్రతినిధులను కామన్ మెనూ కార్యక్రమాలను అట్టహాసంగా ప్రారంభించాలని సూచించింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బోనకల్ మండలంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో, పొంగులేటి తిరుమలాయపాలెం మండలం మహమ్మదాపురం గిరిజన రెసిడెన్షియల్ స్కూల్‌లో, తుమ్మల దమ్మపేట మండలం గండుగుల పల్లిలో కామన్ మెనూ ప్రోగ్రామ్‌ను అట్టహాసంగా ఆరంభించారు. కానీ కలెక్టర్, సిపి మాత్రం ఎవరితో వెళితే ఏ సమస్య వస్తుందోననే అనుమానంతో తో ప్రాంతం నేర్చుకుని వారి కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నారని టాక్ వినిపిస్తోంది. ఇదే పద్యంలో కలెక్టర్ ముజామిల్ ఖాన్ తనికెళ్లలోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో, సీపీ సునీల్ దత్ గొల్లగూడెంలోని మైనారిటీ స్కూల్‌లో కామన్ మెనూ కార్యక్రమాన్ని ఆరంభించారు. ముగ్గురు మంత్రులు, పది నియోజకవర్గాల్లోనూ పట్టున్న నాయకులే. ఈ నేపథ్యంలో ముగ్గురు మంత్రుల అనుచరుల్లోనూ ఆధిపత్య పోరు అంతర్గతంగా ఎల్లప్పుడూ రగులుతూనే ఉంటుంది. ఈ క్రమంలో తమ నాయకులకు ప్రోటోకాల్ విషయంలో ఉన్నతాధికారులు సరైన విధంగా స్పందించాలన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మంత్రుల పర్యటన ఉన్న సమయంలో వైర్‌లెస్ మెసేజ్ వచ్చినప్పుడు కలెక్టర్, సీపీ, డీపీఆర్‌ఓ లు ఆందోళనకు గురవుతున్నారన్న చర్చ జరుగుతోంది. ప్రతీ సారీ ఏదో ఒక విషయంలో జిల్లా పర్యటనకు వచ్చే అమాత్యుల పర్యటనతో పైకి కనిపించని మానసిక ఆందోళన అధికారుల్లో కనిపిస్తోందన్న చర్చ జరుగుతోంది. ముఖ్యంగా మంత్రుల పర్యటనను ఎప్పటికప్పుడు మీడియాకు తెలపాల్సిన డీపీఆర్‌ఓ కార్యాలయంలో ఒక డిపిఆర్వో, మరో ఏపీఆర్వో మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఒకేసారి మంత్రులు జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో సమాచార శాఖ అధికారులు సైతం ఎటు వెళ్లాలో అర్థం కాక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఖమ్మంలోని సమాచార శాఖ కార్యాలయ స్థాయిని అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయికి పెంచి,సిబ్బందిని సరిపడా ఏర్పాటు చేస్తామన్న హామీ ఇప్పటికి నెరవేరడం లేదు. జిల్లాలో ఉన్నతాధికారులు ఎదుర్కొంటు న్నవిచిత్ర పరిస్థితి అన్ని వర్గాల్లో చర్చనీయాంశం మారింది.

# ఇద్దరు పిల్లలతో తల్లి గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి..)

మండలం పరిధిలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామానికి చెందిన గృహిణి కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపానికి గురై క్షణికావేశంలో తన ఇద్దరి పిల్లలకు ఇంట్లో ఉన్న గడ్డిమందును పట్టి తాను కూడా సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఇది గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన సమీపంలోని నర్సాపురం పీహెచ్‌సీకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సల అనంతరం 108 ద్వారా భద్రాచలం తరలించారు. ప్రస్తు తం ఇద్దరు పిల్లలు, తల్లి వేరు వేరు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందు తున్నారు. ఇద్దరి పిల్లల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని సమాచారం.

# సమ్మె నేపథ్యంలో మానసిక ఒత్తిడికి గురై హార్ట్ ఎటాక్ తో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగి

(మొదటి పేజీ తరువాయి..)

గత పది రోజుల నుండి సమ్మె చేస్తున్న నేపథ్యంలో జరిగిన పరిణామాలతో మానసిక ఒత్తిడికి గురైన తిరుమలాయపాలెం ఎం ఆర్ సి నందు సిసిఓగా పనిచేస్తున్న కే హైమావతి హార్ట్ ఎటాక్ మంగళవారం రాత్రి మరణించడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఝాన్సీ సౌజన్య ఆధ్వర్యంలో 300 మందితో ర్యాలీ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె నేపథ్యంలో జరిగిన పరిణామాలతో హైమా వతి మానసిక ఒత్తిడికి గురై హార్ట్ ఎటాక్ తో మరణించడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని అదేవిధంగా ఆమె కుటుంబానికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడితూ ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ పే స్కేల్ ను వెంటనే అమలు చేయాలని ,హైమావతి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీర స్వామి్మ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కనకయ్య, విజయ లక్ష్మి అనిల్, ఇస్మాయిల్, మదార్ సైదులు, సాంబ శివ రావు, సురేష్ ,జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు.

# కన్న కొడుకే కాల యముడు

క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 18 ప్రభాతవార్త :

నవ మాసాలు మోసి కనీ పెంచి పెద్ద చేసింది ప్రయోజకుడు అవుతాడు అనుకున్నా తల్లికి కాలయముడయ్యాడు, మానవత్వాన్ని మరిచాడు మూర్ఖుడిగా ప్రవర్తించాడు, తరచూ ఇంట్లో గొడవలు పడుతున్నాడు, ఇది పద్ధతి కాదని తల్లి మందలించింది, దీంతో తాగిన మైకంలో ఉగ్రరూపాన్ని ప్రదర్శించాడు, జులాయిగా తిరుగుతున్న కుమారుని తల్లిదండ్రులు ప్రవర్తన మార్చుకొని ఏదైనా పని చేసుకొని జీవించమని నచ్చచెప్పారు, ఇది మనసులో పెట్టుకున్న చిన్న కుమారుడు తల్లిని ఎలాగైనా హతమార్చాలని నిర్ణయించుకున్నాడు, చివరకు తను అనుకున్నది సాధించి పథకం ప్రకారం తల్లి గొంతునులిమి హత్య చేసి పరారయ్యాడు ఖమ్మం జిల్లా కానాపురం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానా పురములో నివసిస్తున్న కొప్పెర లక్ష్మీనారాయణ వాణి దంపతులకు ఇరువురు కుమారులు కలరు, స్థిరాస్తి వ్యాపారి లక్ష్మీనారాయణ పెద్ద కుమారుడు త్రినాధ్ ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ సొంత కాళ్లపై నిలదొక్కుకున్నాడు, చిన్న కుమారుడు గోపీనాథ్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో తల్లితో గొడవపడ్డాడు. పక్కింటి వాళ్లు పొయ్యి మీద ఉన్న పాలు వాసన రావడంతో ఓ మహిళ ఇంట్లోకి వెళ్లి గ్యాస్ పొయ్యినుబంద్ చేసింది. ఆ పక్కనే మంచం మీద శ్రీవాణి విగతజీవిగా పడిపోయి ఉంది. చుట్టుపక్కల వారు భర్త లక్ష్మీనారాయణకు సమాచారం ఇచ్చిన వెంటనే ఇంటికి చేరుకొని పరిస్థితిని పరిశీలించాడు. హుటా హుటేనా మంచం మీద నుంచి భార్యను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు, మృతురాలి మెడలో గొలుసు చెవి దిద్దులు ఆభరణాలు సైతం మాయమయ్యాయి, సంఘటన స్థలాన్ని పోలీసులు పోలీసులు జాగిలాలతో కూపీ లాగడంతో ఆధారాలు లభించాయి, భర్త లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు శవ పంచనామా నిర్వహించి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రులో పోస్టుమార్టం చేస్తున్న క్రమంలో చిన్న కుమారుడు గోపీనాథ్ అక్కడ



ప్రత్యక్షమయ్యాడు, దీంతో ఒకసారి గా కట్టలు తెలుసుకొని కుటుంబ సభ్యులు ఆగ్ర వ్యక్తం చేశారు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి, ఈ నేపథ్యంలో పోలీసులు అక్కడికక్కడే అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు బుధవారం నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు న్యాయస్థానం తరలించినట్లు కానాపురం పోలీసులు తెలిపారు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ భాను ప్రకాష్ కేసు నమోదు చేసి చేస్తున్నారు.

# ఎస్సార్ పట్టు వస్త్రాల వ్యాపారాల నిర్వహణకు చర్యలు తీసుకుంటాం

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మహదేవపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త

టస్సార్ పట్టు వస్త్రాలు వ్యాపారాల నిర్వహణకు చర్యలు తీసుకుం టామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం మహదేవపూర్ మండలం, టస్సార్ కాలనీలో పట్టు వస్త్రాలు నేస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టస్సార్ పట్టు వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం స్టాల్ ఏర్పాటు చేయాలని డిఆర్డిఓకు సూచించారు. అలాగే హైదరాబాద్ శిల్పారామంలో పట్టు వస్త్రాలు విక్రయానికి అనువుగా స్టాల్‌ను ఏర్పాటు చేపించినట్లు తెలిపారు. పట్టు వస్త్రాలను ఆన్లైన్ ద్వారా విక్రయించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ నేస్తున్న పట్టు వస్త్రాలను టెస్కో ద్వారా విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టు గుడ్ల నుండి దారం తీస్తున్న తీరును, వస్త్రాలు నేస్తున్న విధానాన్ని ఎంతో ఆసక్తిగా వీక్షించి అభినందించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి వీరలక్ష్మి స్వీట్స్ అండ్ హాట్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. కేంద్రంలో చేస్తున్న తిను బండారాలను పరిశీలించారు. వ్యాపారం ఎలా ఉంది, బాగా నడుస్తుందా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహదేవ పూర్ కూడలి వద్ద నున్న దసలి పట్టు గుళ్ల నిల్వ ప్రాంతాన్ని పరిశీలించి పట్టు గుళ్లను పరిశీలించారు. పట్టు వస్త్రాలకు మంచి డిమాండ్ ఉన్నదని అన్ని సమస్యలు అధిగమిస్తూ అవకాశాలను అందిపుచ్చుకుని వ్యాపార వేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవ రావు, డిఆర్డీఓ నరేష్, సెరికల్చర్ అధికారి సమ్మయ్య, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రోడ్డు మీదనే చిరు వ్యాపారస్తులు రాకపోకలకు అంతరాయం

## హోటళ్ళు ముందు వాహనాలు నిలపడం తో ఇబ్బంది

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రములో రోడ్డు వెడల్పు కార్యక్రములో భాగంగా చెట్లను తొలగ్గించి నప్పటికీ ఇటి వలె మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ ఆధ్వర్యములో సిద్దిపేట్ కరీంనగర్ వరంగల్ హైవే రోడ్డును బస్టాండ్ సర్కిల్ ను సుంద రీకరణ చేయుటకు ప్రారంభించగా కూడా ఆధ్వర్యంలో అధినేత వెంకట రామిరెడ్డి 1. 53 కోట్ల రూపాయలను రక్షించి సుందరీ కరణకు ఆమోదం పొందిన అనంతరం అక్కడి నుండి చిరు వ్యాపారస్తులు డబ్బాలు తొలగిం చినప్పటికీ కూరగాయల బండ్లు కొన్ని రోడ్డు మీదనే ఏర్పాటు చేయడం వలన ట్రాఫిక్ జామ్ తో వాహనాలకు ఇబ్బందికరంగా ఉన్నాయని ప్రజలు తెలియజేస్తున్నారు అంబేద్కర్ జంక్షన్ నుండి బస్టాండ్ మూల మలుపు వరకు హోటల్లు కు వచ్చే వాహనదారులు రోడ్లమీదనే వాహనాలను నిలవ దం వలన ఆ యొక్క ప్రాంతం ఇబ్బందికరంగా ఉంటుందని రాకపో కలకు అంతరాయం కలుగుతున్నారని సందర్భంగా వాహనదారులు తెలియజేస్తున్నారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**- సెమీ క్రిస్మస్ వేడుకలలో**

**పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త: జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో ఏఆర్ అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో ప్రార్థనలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.క్రిస్మస్ ఏసుక్రీస్తు




జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన,సాంస్కృతిక పండుగ అని అన్నారు.ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు.ఈ రోజు ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.అన్ని మతాల ప్రజలు మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను



ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.అనంతరం సెమీ క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ వేడుకలలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్ఐలు నరసింహారావు,కృష్ణారావు,లాల్ బాబు మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏరియా వర్క్షాప్లో సెమీ క్రిస్మస్ వేడుకలు

రుద్రంపూర్, ప్రభాతవార్త: కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ నందు సెమీ క్రిస్మస్ క్రిస్టియన్ సోదరులు మరియు వర్క్ షాప్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, డాక్టర్ విక్టర్ వందనంతో పాటు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, వర్క్ షాప్ యాక్టింగ్ హెచ్.ఓ.డి, బి. శంకర్, హెచ్.ఓ.డి ఐఈడి యోహాన్,హెచ్.ఓ డి,ఫైనాన్స్ సుమలత, వర్క్ షాప్ ఇంజనీర్ టి.అనిల్, ఫిట్ కార్యదర్శులు, ఎండి సత్తార్ పాషా,(ఐఎన్టి యుసి) ఎం మధు కృష్ణ (ఏఐటీయూసీ), సుంకర రామచంద్రరావు (బి.ఎం.ఎస్) పాల్గొన్నారు,జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... సెమీ క్రిస్మస్ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ ఇదే అంకితభావంతో కలిసిమెలిసి అన్ని



పండుగలు చేసుకుంటే సంతోషంగాను ఎంతో అహ్లాదకరమైన వాతావరణము ఉంటుందని, ఈ సందర్భంగా వర్క్ షాప్ ఉద్యోగులందరినీ వారు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు, అలాగే డాక్టర్ విక్టర్ వందనం ఏసుక్రీస్తు జననం గురించి, వారు క్లుప్తంగా వివరించడం జరిగింది, ఈ కార్యక్రమం సంతోషంగా జరుపుకోవడానికి సహకరించిన ఉద్యోగులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సామ్యూల్ సుధాకర్, సంఘవి ర ఐమన్స్,డి.సుందర్ రాజు,



కరుణాకర్, ప్రభాకర్, శివరాం,రవి కుమార్,వెంకట్రాం,యాకుబు ద్దీన్, గిరి, గోపాల్, అశోక్, ఈశ్వరరావు, బాబుద్దీన్, చంద్రశేఖర్, కొప్పుల కుమార్, ఖాజా పాషా, జయరాజ్, తిరుపతి, అలీ బై యేసు రత్నం, జాన్ కెనడి, ఆఫీస్ సూపరెంట్ సూర్య ప్రభ, పద్మావతి, వాసంతిక, ఉమా స్పందన, సంధ్యారాణి, పుష్ప లత, లక్ష్మి, ఉద్యోగులు, డివిఆర్ కార్మికులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్ లు,మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేశారు

# దేశవార్త బొగ్గు గని కార్మికులకు రక్షణ చర్యలు మెరుగుపరచాలి

**- బీఎంఎస్ జాతీయ నాయకులు బొగ్గు**

**పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి**

కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త: , స్టాండింగ్ కమిటీ ఆన్ సేఫ్టీ సభ్యులు 2సంవత్సరాల తర్వాత స్టాండింగ్ కమిటీ ఆన్ సేఫ్టీ సమావేశం ఢిల్లీలో బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల సెక్టార్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్త బొగ్గు గనులలో 80 మంది ఉద్యోగులు విధి నిర్వహణ గని ప్రమాదంలలో మరణించారని, ప్రమాదాలను




అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు, ప్రమాదంలో మరణించిన కార్మికులకు నష్టపరిహారం పెంచాలని,మైనింగ్ సరిహద్దులలో కంచె (ఫెన్సింగ్) ఏర్పాటు చేయాలని కోరినారుసిఎంపిఎఫ్ కుంభ కోణాన్ని సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని, పెన్షన్ ఫండ్ నష్టాల్లో పోకుండా చర్యలు వెంటనే చేపట్టాలని, మెరుగైన వైద్య సదుపాయం కోసం అన్ని కంపెనీలలో సూపర్ స్పెషాలిటీ



ఆస్పత్రులను నిర్మించాలని డిమాండ్ చేసినారుకార్మికుల సంక్షేమం, నివాసం కొరకు పాత క్వార్టర్స్ బదులు, నూతన నవికరణ క్వార్టర్స్ నిర్మించుటకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేసినారని బీఎంఎస్ కార్యదర్శి మాధవ్నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# క్రీడాకారులు తమ ప్రతిభతో జాతీయస్థాయికి ఎదగాలి

పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త: క్రీడాకారులు తమకున్న క్రీడానైపుణ్యం కనబరిచి జాతీయస్థాయికి ఎదగాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సీఎం కప్ నిర్వహణలో భాగంగా మంగళవారం రాత్రి కొత్తగూడెం రామచంద్ర కాలేజీ ఆవరణలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు కొత్వాల షీల్డు అందజేశారు.వాలీబాల్ పురుషుల విభాగంలో పినపాక మండలానికి మొదటి బహుమతి, కరకగూడెం మండలానికి రెండవ బహుమతి, మహిళల విభాగంలో కాచనపల్లి మండలానికి మొదటి బహుమతి, దుమ్ముగూడెం మండలానికి రెండవ బహుమతికి విజయం సాధించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... క్రీడాకారులు మండల, జిల్లా స్థాయిలతోనే సరిపెట్టుకోకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నది, క్రీడాకారులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్వో పరంధామరెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, చైర్మన్ రే మహీధర్, సెక్రటరీ రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, మాలోత్ కోటి నాయక్, డిష్ నాగేశ్వరరావు, అశోక్, ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

టేకులపల్లి, ప్రభాతవార్త




పోగొట్టుకున్న మొబైల్ ను రికవరీ చేసి బాధితుడికి అప్పగించిన బోడు ఎస్సై శ్రీకాంత్ బుధవారం అప్పగించారు. వివరాల్లోకెళ్తే ...బర్లగూడెం గ్రామానికి చెందిన పెనక శాంతారావు , ఈనెల 12 తారీఖున తన మొబైల్ ను పోగొట్టుకున్నాడు అట్టి దాని గురించి బోడు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వారని , మొబైల్ ను దినిఐ యాప్ ని ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ని రికవరీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ఫోన్స్ పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేయడం ద్వారా సిఐఆర్లో అప్లోడ్ చేసి ఫోన్లో రికవరీ చేస్తామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసిన డిఎస్పి



కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 18 - ప్రభాతవార్త: ఆధునిక సమాజంలో యువత పాత్ర చాలా కీలకం అని, యువత సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కొత్తగూడెం డిఎస్పి ఎస్కె అబ్దుల్ రహమాన్ అన్నారు. కొత్తగూడెం ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని యాచకులకు మంగళవారం రాత్రి రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎస్కె అబ్దుల్ రహమాన్, సిఐలు కరుణాకర్, శివప్రసాద్ హాజరై అనాధలకు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సమాజంలోని సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేయాలని, కొత్తగూడెం ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ సేవలు మరింత విస్తరింప చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ్మలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీకాంత్, మెరుగు చింటు, శివ, సిద్దు, కౌశిక్, నవీన్, సుమంత్, శ్రీను ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బి.ఎస్.ఎన్.ఎల్. సేవలను ప్రజలకు మరింత చేరువ చేయండి

ు కామేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త : బిఎస్ఎన్ఎల్ సంస్థ గొప్ప విశ్వాసం నమ్మకం తో సేవాలాందిస్తున్నప్పటికి ప్రజల్లో కొన్ని అపోహల వలన వినియోగం తగ్గిపోతుందని, టవర్స్ రేడియేషన్ వల్ల అనారోగ్యం వస్తుందనే అపోహ తో గత సంవత్సరం లో 60 టవర్లు తగ్గిపోయాయని అదే విధంగా ప్రజా వినియోగం కూడా తగ్గినట్టు మా దృష్టికి వచ్చిందని ఈ నేపథ్యంలో భారత టెలికమ్యూనికేషన్స్ సేవల



పట్ల ప్రజలకు ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన సదస్సుల ద్వారా చైతన్యపరిచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని తద్వారా ప్రజల వినియోగం పెరిగి బిఎస్ఎన్ఎల్ సంస్థకు పూర్వ వైభవం వచ్చే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని కేంద్రమంత్రి ఆదిత్య సింధియా ను టి ఏ సి మెంబర్ బట్టు నాగేశ్వరరావు బుధవారం కోరారు.కేంద్ర మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సంస్థ ఓ గొప్ప సంస్థ అన్నారు.ఇచ్చిన సూచనలు తప్పక ప్రజల్లోకి తీసుకెళ్తామని బిఎస్ఎన్ఎల్ కు పూర్వ వైభవాన్ని తెస్తామని కమిటీ ఏర్పాటు చేసి ప్రజల్లో నమ్మకం కలిగే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ కోశాధికారి, ప్రజా కవి, గాయకుడు, ఉద్యమ నాయకుడు భట్టు వెంకన్న మాట్లాడుతూ కేంద్ర మంత్రి ప్రజల పట్ల చూపిన చొరవను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నాయకులు పాల్గొన్నారు.




# ప్రమాదం అని తెలిసినా పట్టింపు లేదు

**-తూరుబాక వద్ద ప్రధాన రహదారిపై కృంగిన కల్వర్టుపైనే రాకపోకలు**

**-రోడ్డు డైవర్షన్ ఇచ్చినా ప్రమాదభరితమైన కల్వర్టుపైనే భారీ వాహనాల రాకపోకలు**

**-కృంగిన కల్వర్టుపై వాహనాల రాకపోకలను నియంత్రించలేకపోతున్న ఆర్ అండ్ బీ శాఖ అధికారులు**

*దుమ్ముగూడెం ప్రభాతవార్త*

ఆ కల్వర్టుపై వాహనాలను నడిపితే ప్రమాదాలు సంబవించవచ్చునని, హెచ్చరిక బోర్డులను అధికారులు నియమించినా పట్టింపులేకుండా భారీ వాహనాలు సైతం కృంగిన కల్వర్టుపైనే వెళ్తూ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. వివరాలలోకి వెళితే ... దుమ్ముగూడెం మండల పరిధిలోని భద్రాచలం – చర్ల ప్రధాన రహదారి తూరుబాక గ్రామశివారులో ఆర్ అండ్ బీ రహదారిపై కల్వర్టు శిథిలావస్థకు చేరి కృంగిపోయింది. దీంతో ఆర్అండ్బీ అధికారులు, మండల అధికారులు ఆ కృంగిన కల్వర్టు పై నుంచి వాహనాలను నిలిపి వేసి పక్కనే డైవర్షన్ రోడ్డును నియమించారు. కొన్ని రోజుల పాటు భారీ వాహనాలు, లారీలు ఆ పక్కనే నిర్మించిన డైవర్షన్ ద్వారా రాకపోకలు సాగించాయి. కానీ



గత కొన్ని రోజులుగా కృంగిన కల్వర్టు సమీపంలో ఆర్ అండ్ బీ అధికారులు పెట్టిన హెచ్చరిక బోర్డులను సైతం పక్కకు నెట్టి భారీ వాహనాలను సైతం కృంగిన కల్వర్టు పైగుండానే రాకపోకలు సాగిస్తూ నిర్లక్ష్యంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. ఇటీవల కాలంలో చర్ల నుంచి అధిక లోడుతో ఇసుక లారీలు తిరగడంతో కల్వర్టు శిథిలావస్థకు చేరింది. ఆ కల్వర్టు పై నుంచి భారీ వాహనాలు వెళ్తుండడంతో ఏ నిమిషంలో అయినా కల్వర్టు మొత్తం కృంగిపోయి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తాము నిర్మించిన హెచ్చరిక బోర్డులను కొందరు వ్యక్తులు తొలగించినా ఆర్ అండ్ బీ అధికారులు మాత్రం అటు వైపు తొంగి చూడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఇకనైనా అధికారులు కృంగిన కల్వర్టుపై భారీ వాహనాలు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## మార్కెట్ కమిటీ విషయంలో ఏకాభిప్రాయమే

**పిసిసి సభ్యులు నల్లపు దుర్గా ప్రసాద్**

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ విషయంలో వర్గవిభేదాలు ఏమి లేవని అధిష్టానం సూచనలతో డిసిసి జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావుల నిర్ణయం మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నిక ఉంటుందని పిసిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమల మర్రి మురళీలు అన్నారు.మంగళ వారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడారు.పార్టీ లోని అందరూ ఏకాభిప్రాయం మేరకే నిర్ణయం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు అవుల విజయ భాస్కర్ రెడ్డి ఇర్పా శ్రీను పొగాకు సత్తిబాబు బాస్కర్ వెంకటేశ్వర్లు రాజు సర్కార్ తదితరులు పాల్గొన్నారు

## ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

*బూర్గం పహాడ్ ప్రభాతవార్త:*



ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులకు ఐఐటీసీలో ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తార్నాక లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో ఐటిఐ పూర్తి చేసిన ఎలక్ట్రీషన్, పిట్టర్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, కెమికల్ ల్యాబ్ అసిస్టెంట్, ఏసీ మెకానిక్, మోటార్ వెహికల్, డ్రాఫ్స్ మెన్ సివిల్ పాస్ అయిన విద్యార్థులు కృష్ణ సాగర్ ఐటిఐ కు సంప్రదించాలని ఆయన తెలిపారు. పూర్తి వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8919961618 ద్వారా తెలుసుకోవాలని ఆయన కోరారు.

## దివ్యాంగులకు చేయూత

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



భద్రాచలం ఎ ట్ట ణ ం ల ో ని దివ్యాంగురాలు అయిన తెల్లప్రగడ శేష కుమారి, నల్లభోతుల రాణిలకు ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం త్రీ వీలర్ ఎలక్ట్రికల్ వెహికల్స్ పంపిణీ చేయగా అవి పంపిణీ చేసిన రెండు నెలలకే బ్యాటరీస్ కాలిపోవడం జరిగింది. ఆర్థిక స్తోమత లేనందువలన కొత్త బ్యాటరీలు కొనలేక వాహనాలు మూలనబడ్డాయి. దీంతో వాహనాలు లేక బయటకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సమాచారం వాట్సాప్ గ్రూపులో తెలపగానే స్పందించిన సభ్యులు రూ.15వేలు ఫోన్ పే ద్వారా విరాళాలు సమర్పించి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా సమాచారం గ్రూప్ అడ్మిన్ రాజా కిరణ్ మాట్లాడుతూ .. వచ్చిన విరాళంతో 4 కొత్త బ్యాటరీస్ కొనడం జరిగిందని, బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద కొత్త బ్యాటరీలను చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ కార్యదర్శి కంభంపాటి సురేష్, యశోద నగేష్ల చేతుల మీదుగా దివ్యాంగురాళ్లకు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చేగొండి శ్రీనివాసరావు, యశోద పరివర్తన వ్యవస్థాపకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ వాల్మీకి, కోకిరాల రవి, మీసాల గోపి, తదితరులు పాల్గొన్నారు.

## షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

**మూడున్నర లక్షల విలువ గల నూతన వస్త్రాలు, బ్యాగులు,ఆర్థిక సాయం అందజేత**

**క్రీస్తు చూపిన ప్రేమ అందరికీ పంచాలి : మోజెస్ ములక**

*బూర్గంపహాడ్, డిసెంబర్ 18,ప్రభాతవార్త:*

హైదరాబాదుకు చెందిన షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సారపాకలోగల సీయోను ప్రేయర్ హౌస్ మందిరంలో బుధవారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు భక్తి ప్రవక్తలతో నిర్వహించారు. షిలో హు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా బూర్గంపాడు, భద్రాచ లం, అశ్వాపురం, కరకగూడెం,పినపాక, ఆంధ్రా లోని ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు. అల్లూరు సీతారామరాజు జిల్లా ఏటపాక, విఆర్.పురం, కూనవరం, రంప చోడవరం, మారే డుమిల్లి మండలాలకు.. ఒరిస్సా రాష్ట్రంలోని మద్యపాక రాజుపేట లకు చెందిన 150 మంది పాస్టర్లకు క్రిస్మస్ పండుగ సందర్భంగా రూ. మూడున్నర లక్షల విలువ గలిగిన నూతన వస్త్రాలు, బ్యాగులు,ఆర్థిక సాయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్ధన కూడిక ల్లో షిలోహు మిషనరీ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమను ప్రజలందరికీ పంచాలని ఆయన అన్నారు.అదేవిధంగా జనగామ కు చెందిన అగాపే ఇంటర్ ఫెయిత్ మినిస్ట్రీస్ వ్యవస్థాప కులు పాస్టర్ కేఎం జాన్, జయమణి జాన్ లు ఈ ప్రాంత సేవకులకు వస్త్రాలను పంపిణీ చేశారు. హైదరాబాద్ చెందిన బ్రదర్ జోనా బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక గీతాలను ఆలపించారు. ప్రత్యేక ప్రార్థనలను చేశారు.మిఠాయిలు పంచిపెట్టారు. ఈ ప్రార్థన సమావేశానికి స్థానిక సంఘ కాపరి పాస్టర్ డి. పెద్దారావు అధ్యక్షత వహించారు. షిలోహు మినిస్ట్రీస్ బృందం పాస్టర్ సైమన్, పాస్టర్ రాజీవ్, మోతుకూరి చరణ్... బ్రదర్ స్టీవ్ ఏలియట్ ములక, బ్రదర్ ప్రవీణ్... బ్రదర్ ఇమ్మానుయేల్.. ఆయా మండలాల కోఆర్డినే టర్లు డి. పెద్దారావు, యాకోబు, టిఎమ్. కుమార్, పాల్, జోన తాన్, పాల్గొన్నారు.



## డిసెంబర్ 27,28న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**-సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి**

*చర్ల, ప్రభాతవార్త :*




గ్రామ పంచాయితీ కార్మికులకు ఎన్నికలముందు ఇచ్చిన హామీ మేరకు మల్టిపర్పస్ విధానం రద్దుచేసి కనీసవేతనం రూ.26వేలు అమలు చేయాలని, వీటిపై అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటన చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి డిమాండ్ చేశారు.చర్లమండలం గ్రామపంచాయితీ కార్మికుల సమావేశం యూనియన్ నాయకుడు కళ్యాణ్ అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడుతూ .. ప్రభుత్వం ఇచ్చిన హావిలను అమలుచేయాలని హైద్రాబాద్ దర్నాకు వెళ్ళకుండా వేలాదిమందిని అక్రమంగా అరెస్టు చేయటం ద్వారా ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా కార్మికులు చేస్తున్న ఆందోళన పోరాటాలకు పోలీసులు ప్రయోగించి అణిచివేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వం అలసత్వాన్ని నిరసిస్తూ డిసెంబర్ 27, 28 తేదీల్లో రెండు రోజులు పాటు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ప్రకటించిందని, రైతు సంఘం నాయకులు మచ్చారామారావు, సీఐటీయూ నాయకులు పామరుబాలాజి, మాజి వార్డు సభ్యులు దొడ్డి హరినాగవర్మ, ఐద్వా నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షారోని సమావేశంలో పాల్గొని మద్దతు తెలపగా, సీఐటీయూ నాయకులు సమ్మక్క, సురేంద్ర, రాజేష్, త్రిమూర్తులు,పార్వతి, పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయ మే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహిం చారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతా రోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది.

# జిల్లా విద్యాశాఖ అధికారికి విద్యార్థుల నుంచి వినూత్న నిరసన

**తొమ్మిది రోజులుగా మాకు విద్య బోధనలు చేయడం లేదన్న విద్యార్థులు**

**మా టీచర్లు మాకే కావాలంటూ ప్లాకార్డులతో వినూత్న నిరస న**

**సీఎం సార్ మా గోడు పట్టదా అంటూ విద్యార్థులు ఆవేదన**

చండ్రుగొండ ప్రభాతవార్త





జిల్లా విద్యాశాఖ అధికారికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థుల నుంచి వినూత్న నిరసన తగిలింది. బుధవారం చండ్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటాచారి ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా వంటశాలను సందర్శించి భోజనాలు నాణ్యతను పరిశీలించారు. అలాగే స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంలో విద్యార్థులందరూ పాఠశాల ఆరు బయట కూర్చుని తమకు తొమ్మిది రోజులుగా టీచర్లు రాకపోవడంతో పాటలు బోధించడం లేదని. మా టీచర్లు మాకే కావాలంటూ ప్లాకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. చండ్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 309 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కేజీబీవీలో 28 మంది టీచింగ్, నాన్ టీచింగ్, ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరికీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వ శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు తమ సమస్యను పట్టించుకోవడంలేదని ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగారు. దీంతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉన్న విద్యార్థినిలు తొమ్మిది రోజులుగా పాఠాలు చెప్పకపోవడంతో పాటు టీచర్లు కనిపించకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా విద్యార్థినులను దృష్టిలో పెట్టుకొని సమ్మెలో ఉన్నప్పటికీ కొంతమంది టీచర్లు, వంట మనుషులు, విద్యార్థినీలకు వండిపెట్టి వారి బాగోగులు చూసుకుంటున్నారు. ఇప్పటికైనా సీఎం సారు మా బాధలు చూసి వెంటనే టీచర్లను రెగ్యులర్ చేసి తమ టీచర్లను తమకే కేటాయించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, ఎఫ్ఏఓ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**గుంపెన సహకార సంఘం**

**సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్**

**ఎమ్మెల్యే జారే కృషితోనే ధాన్యం**

**కొనుగోలు కేంద్రం ఏర్పాటు**

చండ్రుగొండ ప్రభాతవార్త



ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని గుంపెన సహకార సంఘం సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ అన్నారు. బుధవారం చండ్రుగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గుంపెన సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సహకార సంఘం అధికారి సయ్యద్ కుర్షిద్, తహశీల్దార్ బి సంధ్యారాణి, చైర్మన్ బోయిన్నపల్లి సుధాకర్ పాల్గొన్నారు. ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకారం సంఘం అధికారి రిబ్బిన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... గుంపెన సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే చండ్రుగొండ వ్యవసాయ మార్కెట్లో నేడు 11వ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు సహకార సంఘం పరిధిలో 70 వేల క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని. దానికి సంబంధించిన దాదాపు రూ 13 కోట్ల రూపాయలు, అలాగే బోనస్, రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 12.62 వరి వంగడం ను సాగు చేయడం జరిగిందన్నారు. మిల్లర్స్ కూడా ఆలస్యం లేకుండా వచ్చిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారన్నారు కావున రైతులందరూ ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పాల పోసి, తేమ శాతం 17 వచ్చేలా చూసుకొని ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. ఈ సందర్భంగా డి సి ఓ మాట్లాడుతూ... వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో కొద్దిగా ఆలస్యం అయినా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రతి సంవత్సరం రైతులకు ఇబ్బంది లేకుండా వ్యవసాయ మార్కెట్లోనే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు అయ్యేలా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగానే రైతులు తమ ధాన్యాన్ని విక్రయ కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక కృషితోనే వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.. ధాన్యం పండించిన రైతులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే స్పందించి వెంటనే కలెక్టర్ సమాచారం ఇచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఆయన ఎనలేని కృషి చేశారు అన్నారు. త్వరలోనే మార్కెట్ యార్డ్ లో ఉన్న చెట్లను పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించి. రైతులు పండించిన పత్తి, వరి, అపరాలు, కూడా కొనేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, సీఈఓ ఎస్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, దారం గోవింద్ రెడ్డి, సయ్యద్ రసూల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ రావు, నరుకుల్ల వాసు, పోశం హనుమంతురావు, సిహెచ్ లక్ష్మణ్, సిహెచ్ రాములు, బడుగు శంకర్, మెకానిక్ చారి, వేముల కోటి, టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, జి విజయలక్ష్మి, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

# గవర్నమెంట్ ప్లీడర్ పోస్టుల (జి.పి) నియామకాల్లో ముస్లిం మైనార్టీ లకు అవకాశం ఇవ్వాలి

కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:



అంతర్జాతీయ మైనార్టీ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అహలే సున్నత్వల్ జామాత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కూలిలైన్ లోని జిల్లా కార్యాలయం లో ఏ.యస్.జే. జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏ.యస్.జే. చైర్మన్ యం.ఏ.రజాక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో మైనార్టీ హక్కులకు భంగం కలగకుండా చూసే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. జిల్లా కోర్టు లో ప్రభుత్వ న్యాయవాదుల, అదనపు ప్రభుత్వ న్యాయవాదుల (జి.పి.లు అదనపు జీపిలు) నియామకాల్లో ముస్లిం మైనార్టీ న్యాయవాదులకు సముచిత స్థానం కల్పించాలని, కనీసం ఒక్క పోస్టు అయిన ముస్లిం మైనార్టీ లకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అహలే సున్నత్వల్ జామాత్ వైస్ చైర్మన్ మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ ఖాద్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ శామీయుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సేన్ ఖాన్, మహమ్మద్ షఫీ ఖాద్రి, మ. మహమ్మద్ అక్తర్ పాషా, షేక్ నయీమ్, మహమ్మద్ యాకుబ్ మహ్మద్ ఉస్మాన్, పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# దేశి బ్యాచ్ ఇన్ పుట్ డీలర్లకు శిక్షణ



కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:

దేశి బ్యాచ్ లో 2024-25 సంవత్సరంలో శిక్షణ పొందుతున్న దేశీ బ్యాచ్ ఇన్పుట్ డీలర్లకు బుధవారం చుంచుపల్లి మండలం రామవరం రైతు



వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు డీలర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇన్పుట్ డీలర్లకు బ్యాగులు మరియు ఆరు రిజిస్టర్లు సమస్య పరిష్కార రిజిస్టర్, పొలము సందర్శన రిజిస్టర్, ప్రాంతాలవారి పంటల రిజిస్టర్, అసైన్మెంట్ రిజిస్టర్, రైతు విజయ గాధ రిజిస్టర్, హెర్బేరియం రిజిస్టర్ లను డీలర్లు ఏ విధంగా నిర్వహించాలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు... మాట్లాడుతూ నత్రజని ఎరువు వాడకం, (యూరియా ఎరువు) తగ్గించుకొనుటకు జీవన ఎరువు అజోల్ల వినియోగం గురించి డీలర్లకు వివరించారు. అజోల్లా జీవన ఎరువు గాలిలో ఉన్న నత్రజని గ్రహించి పొలంలో పంటకు అందజేయడం ద్వారా యూరియా ఎరువుల వాడకం తగ్గుతుందన్నారు. దేశీ సభ్యులకు మునగ సాగు వల్ల వచ్చే ఆర్థికపరమైన లాభాల గురించి వివరించారు. ఈ సందర్భంగా డీలర్లందరూ కలిసి డీఏవోను సన్మానించారు.

# క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

**- క్రీడాకారులను ప్రోత్సహిస్తే సత్ఫలితాలు**





కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:

గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా క్రీడాకారులకు సూచించారు. రామచంద్ర కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డిపోటీల్లో గెలుపొందిన క్రీడా జట్లకు షీల్డులు, ప్రశంశా పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ విద్యాసంస్థలు, పాలకులు, విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదువలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులూ కొత్వాల శ్రీను, నాగా సీతారాములు, డిఎస్పో పరంధామిరెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ అధక్షులు యుగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కార్యాలయంలో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం

**కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:**
సింగరేణి ప్రధాన కార్యాలయములోని జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం ఛాంబర్ నందు బుధవారం సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యల గురించి జనరల్ మేనేజర్(ఐఆర్ పిఎం) కవితా నాయుడు అధ్యక్షతన గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియూసి) నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. సెంట్రల్ వర్క్‌షాప్,మెయిన్ వర్క్‌షాప్‌లో ఖాళీగా ఉన్న ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎంవీ డ్రైవర్, మేసన్, పెయింటర్, హామర్‌మ్యాన్ పోస్టులను భర్తీ చేయాలని, డిజిఎం(సివిల్), సెంట్రల్ స్టోర్స్, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్లలో క్లర్కులు మరియు జనరల్ మజ్దూర్ల ఖాళీల ను భర్తీ చేయాలి.. డీవైజీఎం (సివిల్), అన్ని విభాగాల కార్యాలయంలో అవసరాన్ని బట్టి ఏసి లను



అమర్చాలి.. హెడ్ ఆఫీస్ ఎదురుగా ఎండీ టైప్ క్వార్టర్స్ పక్కన ఖాళీ స్థలంలో పార్కును ఏర్పాటు చేయాలి... కార్పొరేట్ ఆసుపత్రుల ప్రిస్క్రిప్షన్ ప్రకారం నాణ్యమైన మందులు, ఔషధాల సేకరణను సరఫరా చేయాలి...వైద్యులు, వార్డు సహాయకులు, నర్సులు, ఆయాలు మరియు స్కావెంజర్ల ఖాళీలను భర్తీ చేయాలి... క్యాజువాలిటీ, ఔట్ పేషెంట్ ముందు చక్రాల కుర్చీలు, స్ట్రెచర్ సదుపాయం కల్పించాలి... తదితర వాటిపై చర్చించారు. ఈ పది అంశాలపై సుధీర్ఘముగా సమీక్షించి సంస్థ పరిధిలో ఉన్న మేరకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని జనరల్ మేనేజర్(ఐఆర్ పిఎం) కవితా నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్, బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ఏజిఎం(ఐఈ) బొజ్జ రవి, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, ఏసిఎంఓ ఎం.ఉష, డిజిఎం(పర్సనల్) బి. రాజ గోపాల్, డిజిఎం(సివిల్) రాజ శేఖర్, డిజిఎం(ఎస్టేట్స్) హీర్య, ఎస్ఈ(ఐఈ) వై.శంకర్ రెడ్డి, ఏఐటియూసి కార్పొరేట్ ఏరియా అసిస్టంట్ బ్రాంచ్ సెక్రెటరీ రాము, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పార్కును సందర్శించిన ఏరియా జిఎం షాలేం రాజు

**రుద్రంపూర్, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం ఏరియా రామవరంలోని అంబేద్కర్ పార్క్‌ను జనరల్ మేనేజర్ షాలేం రాజు సందర్శించారు. ఈ సందర్భంగా పార్కులోని సమస్యలు స్థానికులను అడిగి తెలుసుకున్న వారికి స్థానిక నాయకులు వాకింగ్ ట్రాక్ తదితర సమస్యలను జీఎం దృష్టికి తీసుకొచ్చారు, వెంటనే స్పందించిన జీఎం గారు సంబంధిత ఏజీఎం (సివిల్) రామకృష్ణ గారికి త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించి, సింగరేణి కంపెనీ కార్మిక ప్రాంతాలలో పార్కులను ఎంతో సుందరంగా ఆహ్లాదకరమైన



వాతావరణంలో సింగరేణి కార్మికులు వారి కుటుంబాలు సంతోషంతో సేద తీరడానికి పార్కులను ఎంతో ఖర్చుతో నిర్మాణం చేపట్టడం జరిగిందని రామవరం అంబేద్కర్ పార్కులో కూడా గతంలో చేపట్టడం జరిగింది. అన్ని పార్కులను ఆహ్లాదకరమైన అంగులతో ఏర్పాటు చేస్తున్నామని దానిలో భాగంగానే రామవరం చమన్ బస్తి అంబేద్కర్ పార్క్ ను కూడా సుందరికరణ చేస్తామని స్థానిక నాయకులు స్థానిక ప్రజలు అభ్యర్థన మేరకే పార్కును సందర్శించడం జరిగిందని వారన్నారు. టాయిలెట్లు వాకింగ్ ట్రాక్ ను పార్కులోని సమస్యలన్నీటిని పూర్తి చేసి సందర్శకులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు సివిల్ (ఏజిఎం) సిహెచ్.రామకృష్ణ, స్థానిక నాయకులు కనక రాజ్ తోగరు రాజశేఖర్ షేక్ షరీఫ్ దిలీప్ రేవంత్ తదితరులు పాల్గొన్నారు

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కోనేరు







**కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:**
జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలం సాటివారిగూడెం గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు జీవిత చరిత్ర గురించి క్రైస్తవ సోదర సోదరీమణులకు వివరించారు.అంతరం కేక్ కట్ చేసి ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, లక్ష్మణ్ అగర్వాల్, మసూద్, ఐకి సత్యనారాయణ, కిరణ్, చర్చి ఫాదర్, క్రైస్తవ పెద్దలు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ అడ్వైజరీ బోర్డు సమావేశం

**కొత్తగూడెం, ప్రభాతవార్త:**
తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు డాక్టర్ యల్. భాస్కర్ నాయక్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన కమ్యూనిటీ అడ్వైజరి బోర్డ్ (సీఏబీ) సమావేశం స్థానిక కలెక్టరేట్ ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగినది. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు అందరూ బాధ్యతాయుతంగా టిజి సాక్స్ ఆదేశాలు అనుగుణంగా మ్యాపింగ్ చేసి హై రిస్క్ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. హెచ్ఐవి ఎయిడ్స్ నివారణకు అన్ని ప్రభుత్వ విభాగాల వారు సహకరించి ఈ మ్యాపింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.



బాలాజీ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎయిడ్స్ అండ్ లెప్రసీ). జే. యం. స్వర్ణలత లెనీనా, యం. నాగరాజు ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... హైరిస్క్ వ్యక్తుల గుర్తింపునకు తగిన సూచనలు, సలహాలు తెలియజేశారు మరియు హెచ్ఐవి సోకిన వారి పట్ల ఆదరణ చూపాలని హెచ్ఐవి సోకిన ఏ ఒక్కరూ మరణించకుండా వారికి తగిన వైద్య సహాయం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నెట్వర్క్ ఆపరేటర్లు ఫిమేల్ సెక్స్ వర్కర్ల ప్రతినిధులు, మేల్ సెక్స్ వర్కర్ల



ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రోగ్రాం మేనేజర్లు రాజేంద్ర ప్రసాద్, నవీన్, సాగర్ రెడ్డి, ఆశా పాజిటివ్ పీపుల్ నెట్వర్క్ ప్రెసిడెంట్ ఏ. శంకర్, వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీం డీఆర్పీ శివ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్ సిబ్బంది సత్యకుమార్, నాగయ్య, మెహమూద్ అలీ, వీరయ్య, ఫయాజ్ మొహినుద్దీన్, పాయం శ్రీను, పారా మెడికల్ ఆఫీసర్, ది గాడ్ థెరెస్సా మహిళా మండలి సిబ్బంది. సెక్యూర్ స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది, కమ్యూనిటి చాంపియన్ లు అపూర్వ, లాలస, లక్ష్మీ, రాణి, శాంతి, వర్షిణి, భూషణం తదితరులు పాల్గొన్నారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

# అమిత్ షా రాజీనామా చేయాలి



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం తెలుపుతూ ఎన్.ఎస్.యు.ఐ నిరసనకు దిగింది. అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మధ్య అంబేద్కర్ అంబేద్కర్... అంబేద్కర్... అనడం ఫ్యాషన్ గా మారింది వాళ్లు అన్నిసార్లు అలా అనడం కంటే దేవుడి పేరును స్మరిస్తే స్వర్గంలో స్థానం దక్కుతుంది అని అమిత్ షా వ్యాఖ్యానించడంతో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని పార్లమెంట్ లో చులకన భావంతో మాట్లాడడంతో పాటు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారా పార్లమెంటులో ఇలా అంబేద్కర్ గారిని అవమానించడం సరికాదని తీవ్రంగా ఖండించారు.

# ఆర్‌సీహెచ్‌పీ ఉద్యోగుల సమస్యలపై చర్చించిన రజాక్



**రుద్రంపూర్, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియా లోని ఆర్ సి హెచ్ పి నందు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులతో కలిసి ఆర్ సి హెచ్ పి హెచ్.ఓ.డి, కరిముల్లాను ఆర్.సి హెచ్.పి, ఉద్యోగుల సమస్యలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఉద్యోగుల ప్రమోషన్స్ త్వరగా ఇచ్చే విధంగా చూడాలని, సరిపడ మ్యాన్ పవర్ లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారని, కన్వేర్ బెల్ట్ మీద డస్ట్ ఎక్కువ రావడం వల్ల ఆరోగ్యం పాడవుచు న్నది, కావున వాటర్ స్ప్రే చేయించాలని, ఎలక్ట్రిషన్స్ మరియు ఫిట్టర్స్ రిక్వైర్మెంట్ ఉన్నందున వారిని తొరథిగతన తీసుకోవాల ని,కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి యూనియన్ ద్వారా ఈ యొక్క సమస్యలను ఆర్.సి.హెచ్.పి,హెచ్.ఓ.డి, కరిముల్లా కు వివరించడం జరిగింది. ఎ ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శి డి శంకర్ బాబు, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ కృష్ణమోహన్, ఐఎన్టియుసి నాయకులు సాంబశివరావు, ఎండి జానీ, డి శ్రీనివాస్, ఫోర్ మెన్ క్రాంతి కుమార్, కొలుగురు శ్రీనివాస్, కుమార్, క్రాంతి, ప్రవీణ్, ప్రేమ్, రాధాకృష్ణ, దుర్గ ప్రసాద్, భాగం శ్రీనివాస్, ఉద్యోగులు, డి ఎల్ ఆర్ కార్మికులు, అప్రెంటిస్లు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ చరిత్రను యువతకు చాటండి: భాగం

బోనకల్: ప్రభాతవార్త,,
భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో, తాడిత, పీడిత, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, హక్కుల కోసం అనునిత్యం పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) వందేళ్ల చరిత్రను నేటి యువతరానికి తెలియజేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు శ్రేణులకు పిలుపునిచ్చారు. ముందల కేంద్రంలో బోనకల్, మధిర మండలాల, మధిర పట్టణ కార్యవర్గ సభ్యుల సంయుక్త సమావేశం ఆకెన పవన్, సిలివేరు శ్రీనివాస్ రావుల అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి భాగం హేమంతరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో భారత కమ్యూనిస్టు పార్టీ కీలక భూమిక



పోషించదన్నారు. మీరట్, కన్పూర్ కుట్ర కేసులలో వదుల సంవత్సరాల పాటు కమ్యూనిస్టులు జైలు జీవితం గడిపినట్లు ఆయన గుర్తు చేశారు. అక్టోబర్ విప్లవం విజయవంతమైనందున భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన తొలి రోజులల్లోనే బ్రిటీష్ ప్రభుత్వం సిపిఐని రద్దు చేసిందని అన్నారు. సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ ఒక్క సిపిఐ అని అన్నారు. దేశ సమగ్ర కోసం, ఐక్యత కోసం పంజాబ్ జరిగిన వేర్పాటు వాదానికి వ్యతిరేకంగా సిపిఐ పోరాడిందని అన్నారు. తెలంగాణలో సాయుధ పోరాటంతో ఈ ప్రాంతాన్ని విముక్తి చేసిన ఘనత ఒక్క సిపిఐదేనని అన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్మృతులు, వీరగాథలు ఉన్నట్లు ఇప్పుడున్న యువతకు తెలియదని అన్నారు. ప్రతి గ్రామంలో అప్పటి నాయకులు పంచిన భూముల విషయాలు, చేసిన త్యాగాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుత యువతకు తెలియజెప్పాల్సిన బాధ్యత మనమీదే ఉందని అన్నారు.

# వంద సంవత్సరాల ప్రారంభ వేడుకలను జయప్రదం చేయండి

బోనకల్: ప్రభాతవార్త,,
సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ వంద సంవత్సరాల ప్రారంభ వేడుకలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. వందేళ్లలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి కార్యకర్త పార్టీ చరిత్రను యువతరానికి తెలిసేలా ప్రచారం చేయాలని అన్నారు. ఈ నెల 26న సర్దార్ పటేల్ స్టేడియం నుండి భక్తకళారామదాసు కళాక్షేత్రం వరకు వందమంది రెడషర్ట్ వాలంటీర్లు, వంద జెండాలతో ర్యాలీ ఉంటుందని అన్నారు. అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగే వంద సంవత్సరాల ప్రారంభ సభను ప్రతి సభ్యుడు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో సుదీర్ఘ కాలం



పాటు అభివృద్ధి కోసం కృషి చేసిన పారుపల్లి రాఘవులు(బ్రాహ్మణపల్లి), యంగల యేలేషు (కలకోట), వల్లభోయిన జానయ్య, తూము సుశీలమ్మ (రాయన్నపేట), కంటెపూడి దేవదానం(రాయపట్నం) తదితరులను ఈ సందర్భంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు జమ్ముల జితేంద్రరెడ్డి, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు, ఏనుగు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్లపల్లి ప్రకాశరావు, ఎంఎ రహీం, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్, చెరుకూరి వెంకటేశ్వరరావు, అన్నవరపు సత్యనారాయణ, జిల్లా బ్రహ్మ, ఎస్ కె కొండా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మధిర మండల నాయకులు నాగకృష్ణదారి, యంగళ పెద్ద రమేష్, బుర్రి నాగేశ్వరరావు, బెజవాడ నరేష్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, యంగల వెంకటమ్మ, ఏనుగు రవి, వంగాల నరసింహ, వంగాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షాఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్..

కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:
రాష్ట్రంలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవారపు కనకయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కనకయ్య మాట్లాడుతూ... సమగ్ర శిక్షా ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ,ప్రతి



సంవత్సరం రెన్యూవల్ చేసుకునే పద్ధతిని విరమించు కోవాలని డిమాండ్ చేశారు మార్పు అంటే టీఎస్ ను టీజీగా ,తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చటం కాదని మార్చాల్సింది. కార్మికులు ఉద్యోగుల జీవితాలను అందుకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యపు వైఖరిని విడనాడాలని చర్చల ప్రక్రియను వేగవంతం చేసి నిర్దిష్టమైన హామీలు ఇవ్వడం ద్వారా, ఇచ్చిన హామీలను అమలు చేయడం ద్వారా సమ్మెను విరమింపజేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. మినిమం టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాట తప్పితే కార్మికులు ఉద్యోగులు పోరాట బాట పడతారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన కార్మికులకు, ఉద్యోగులకు ఏ ప్రయోజనాలు కల్పించలేదని విమర్శించారు. ఏమి సాధించారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుతున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో ఉన్న కార్మికులు, ఉద్యోగులు ప్రభుత్వ విధానాల పట్ల తీవ్రమైన అసంతృప్తి ఉన్నారని అసంతృప్తి తీవ్ర రూపం దాల్చకముందే ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ తరపున సంఘీభావం తెలియజేసిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మాథ్స్, సైన్సు ఒలింపియాడ్ లో బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ

సారపాక, ప్రభాతవార్త :
రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థినీ విద్యార్థుల లో మాథ్స్ మరియు సైన్సు కు సంబంధించి ప్రతిభను వెలికి తీసేందుకు ఎస్ఆర్ఎఫ్ ఒలింపియాడ్ వారు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మ్యాథ్స్, సైన్సు ఒలింపియాడ్ పరీక్షలో బ్రిలియంట్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి రెండవ రౌండ్ కు ఎంపికైనట్లు బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డా.బిఎస్ఆర్ తెలియజేసారు. నవంబర్ 12 న నిర్వహించిన మాథ్స్, సైన్సు ఒలింపియాడ్ మొదటి రౌండ్ పరీక్షలో తమ విద్యార్థులు పాల్గొని పరీక్ష రాయడం జరిగిందన్నారు. మంగళవారం వెలువరించిన ఫలితాల్లో రెండవ రౌండ్ అయినటువంటి మాథ్స్, సైన్సు పరీక్షకు తమ విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను బి ఎన్ ఆర్ అభినందించి భవిష్యత్తు లో కూడా మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

### హత్య కేసులో నిందితులకు శిక్ష ఖరారు

పెనుబల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త
మండల పరిధిలోని బ్రహ్మళకుంట గ్రామానికి చెందిన ఏట్కూరి నరసింహారావు హత్య కేసులో బ్రహ్మళకుంట గ్రామానికి చెందిన ఏ1 బానోత్ గోపి, ఏ2 బానోత్ వెంకటేశ్వరరావు, ఏ3 బానోత్ బీమా, ఏ4 బానోత్ మోహన్, ఏ5 అజ్మీరా రవీంద్ర, ఏ6 బానోత్ కృష్ణలకు జీవిత ఖైదు, రూ. 10 వేల జరిమానా మరియు ఏ7 వాంకుడోత్ మంగమ్మకు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 5 వేల డబ్బులు జరిమానా విధిస్తూ బుధవారం 6వ ఏడిజే సత్తుపల్లి కోర్టు వారు తీర్పు చెప్పారు. ఈ కేసులో దర్యాప్తు అధికారులు టి. రవికుమార్ ఇన్స్పెక్టర్, టి. కరుణాకర్ ఇన్స్పెక్టర్, ఎస్సై నాగరాజు, కానిస్టేబుల్ కె.గిరి తదితరులు పాల్గొన్నారు.

### పూసుకుంట గ్రామంలో అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించాలి -ఐటిడిఏ పీవో బీ.రాహుల్




భద్రాచలం, ప్రభాతవార్త :
పూసుకుంట గ్రామంలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజనులకు మౌలిక వసతులు ముఖ్యంగా కరెంటు, రోడ్డు, వ్యవసాయానికి సంబంధించిన అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించి ఆ గ్రామాల లోని గిరిజనులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం తన చాంబర్లో హార్టికల్చర్, అగ్రికల్చర్, కరెంటు, ఫారెస్ట్ అధికారులతో ఆ గ్రామంలో కల్పించవలసిన మౌలిక వసతుల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పర్యటన సందర్భంగా గ్రామస్తులు కోరిన విధంగా రోడ్డు సౌకర్యం, పంటలు పండించుకోవడానికి కరెంటు సౌకర్యం, బోర్లు వేయడానికి ప్రతిపాదించినందున తప్పనిసరిగా రోడ్డు క్లియరెన్స్ కి ప్రతిపాదనలు సమర్పించినందున ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు పనులు ఈ వారంలో ప్రారంభించాలని, ఈనెల 31 నుండి కల్వర్టులు సంబంధించిన పనులు కూడా ప్రారంభించాలని, అలాగే ఆ గ్రామంలో నీటి వసతి కొరకు తప్పనిసరిగా బోర్లు వేయించాలని, అలాగే కరెంట్ సరఫరా ఇవ్వాలని, ఐటీడీఏ ద్వారా హార్టికల్చర్ మరియు వ్యవసాయం చేసుకునే రైతులకు ఐటీడీఏ ద్వారా మోటార్లు అందిస్తామని, కరెంట్ సరఫరా చేయడానికి సబ్సిడీ 70 ఉన్నందున మిగతా 30 శాతం ఐటిడీఏ ద్వారా చెల్లించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని, బోరు, కరెంటు సౌకర్యం కలగగానే తమ పొలాల్లో ఆయిల్ ఫామ్ చెట్లు వేయించి, అంతర్ పంటలుగా జొన్న, కొండజొన్నలు, బొబ్బర్లు వేసుకునేలా వ్యవసాయ అధికారులు వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని, పూర్తిస్థాయిలో కరెంటు బోర్లు నిర్మాణం చేపట్టిన తర్వాత మునగ చెట్లు, ఇతర పండ్లకు సంబంధించిన చెట్లు వేసే విధంగా సూచించాలని అన్నారు. అధికారులందరూ సమన్వయంతో మంత్రి చెప్పిన విధంగా వారికి కావాల్సిన అన్ని వసతులు కల్పించాలని అన్నారు. సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కరెంటు ఎస్సీ మహేందర్ రెడ్డి, ఏడి వెంకటరత్నం, జిల్లా ఉద్యానవన అధికారి కిషోర్, డీఏవో బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు ప్రజలకు మెరుగైన సేవలు అందేలా విధులు నిర్వహించాలి
## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు పని చేయాలి

### సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని పలు కార్యాలయాలు, సెక్షన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*ఖమ్మం, డిసెంబర్ 18, ప్రభాత వార్త :*
ప్రజలకు మెరుగైన సేవలు అందే విధంగా ప్రభుత్వ సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని వివిధ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు . కలెక్టరేట్ లో భోజనశాల, ముఖ్య ప్రణాళిక అధికారి, రెవెన్యూ విభాగాలు, హౌసింగ్ సెక్షన్, లేడీస్ లాంజ్, స్ట్రాంగ్ రూం లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై కలెక్టరేట్ కు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను ఓపిగ్గా వింటూ త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్ లో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన భోజనశాల గదిని పూర్తి స్థాయిలో వినియోగించాలని కలెక్టర్ అన్నారు. విధులకు సిబ్బంది సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని తెలిపారు. హౌసింగ్ సెక్షన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, నిరుపేదలైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని అన్నారు. మనం అధికారులుగా ఉన్న సమయంలో పేదలకు సహాయం చేయాలనే దృక్పథంతో పని చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికీ పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# ప్రాజెక్ట్ పనుల భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### శాఖలు సమన్వయం తో సమస్యలు పరిషరించాలి

### వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

*ఖమ్మం, డిశంబర్ 18 ప్రభాత వార్త:*
జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్ట్ ల భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో వివిధ ప్రాజెక్టు భూసేకరణ పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నేషనల్ హైవే 365 బిజీ ఖమ్మందేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ కు ప్యాకేజి1,2,3 లకు సంబంధించి 1358.1650 ఎకరాల భూ సేకరణకు గాను 1292.1825 ఎకరాలకు అవార్డ్ పూర్తి చేసినట్లు, నేషనల్ హైవే ద్వారా రూ. 362.17 కోట్లు పరిహారాన్ని డిపాజిట్ చేసినట్లు ఆయన అన్నారు. రూ. 355.85 కోట్ల నష్ట పరిహారం రైతుల ఖాతాలకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ధాంసలాపురం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ కి కావాల్సిన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల వారిగా చేయాల్సిన భూసేకరణ, పూర్తి చేసినది, ఇంకనూ చేయాల్సినది, కోర్టు కేసులో వున్నది తదితర అంశాలపై కలెక్టర్ అధికా రులకు సూచనలు చేశారు. సీతారామ ఎత్తిపోతల పథకం ఏన్కూరు లింక్ కాల్వ మిగులు భూసేకరణ పూర్తిపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనుల భూసేకరణ కు రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పమిచేయాలన్నారు. భూసేకరణ చేసిన ప్రాజెక్టులకు సంబంధించి పనులు అంతరాయం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఇర్రిగేషన్, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# క్లినికల్ అప్రెంటిషిప్ శిక్షణ కొరకు 23లోగా దరఖాస్తు చేసుకోవాలి
## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 18, ప్రభాత వార్త :*
ఇంటర్మీడియట్ ఎం.పి.హెచ్.డబ్ల్యూ. (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థినిలకు ఒక సంవత్సరం క్లినికల్ షిప్ శిక్షణ సత్తుపల్లి, మధిర, తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రులలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థినిలు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి సమీకృత జిల్లా కలెక్టర్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో ఈనెల 23 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

# రేపుజాబ్ మేళా.!!
## జిల్లా ఉపాధి అధికారి మాధవి

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 18, ప్రభాత వార్త :*
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అయిన హెటరో నెక్సిటీ, ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 20న శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోని హెటరో నెక్సిటీ లో ప్రొడక్షన్ / సపోర్ట్ (20 ఖాళీలు), ఇంజినీరింగ్ / మెయింటనెన్స్ (50 ఖాళీలు), ప్రొడక్షన్ (110 ఖాళీలు) ఉద్యోగాలకు గాను, అలాగే ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఖమ్మంలో రిలేషన్ షిప్ ఆఫీసర్ (30 ఖాళీలు), బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్ (5 ఖాళీలు), బ్రాంచ్ రిలేషన్ షిప్ ఆఫీసర్ (5 ఖాళీలు) ఉద్యోగాలు భర్తీ చేయుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక కాబడిన వారికి 10 వేల నుండి 35 వేల వరకు వేతనం ఉంటుందని, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల ఇంటర్, ఐ.టి.ఐ. ఫిట్టర్, ఎలక్ట్రికల్, మెకానికల్, కెమికల్ డిప్లొమా, ఎం.బి. ఏ., ఏదేని డిగ్రీ అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 8121040350, 9966077622 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# వెల్ బేబీ షో
## -ఫ్యాన్సీడ్రస్‌లో ఆకట్టుకున్న చిన్నారులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18:*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని సింగరేణి ఆసుపత్రిలో బుధవారం వెల్ బేబీ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగుల చిన్నారులు రకరకాల ఫ్యాన్సీ డ్రస్‌ల్లో అందరిని ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ షోలో గెలుపొందిన చిన్నారులకు ఏరియా జీఎం దుర్గం రామచందర్, సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి బహు





మతులు అందజేశారు. ఈ నెల 23న జరగనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా చిన్నారులకు వెల్‌బేబీ షో నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం (పర్సనల్) సలగల రమేష్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డీవైసీఎంవో మేరికుమారి, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ సురేష్, డీవైపీఎం పీబీ అవినాష్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సేవ సెక్రటరీ షాకీరా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
## - మాదకద్రవ్యాల నిర్మూలన ర్యాలీలో ఎస్. సతీష్‌కుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18 :*
యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణాకు వ్యతిరేకంగా ప్రతిఒక్కరు పోరాడాలని మణుగూరు సీఐ ఎస్ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదరద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గంజాయితో పాటు మాదకద్రవ్యాల అక్రమరవాణాను ప్రతిఒక్కరు అడ్డుకోవాలన్నారు. ప్రతి నెల డ్రగ్స్‌రహిత తెలంగాణ కోసం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలుత మణుగూరు సురక్షాబస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎస్సైలు మేడా ప్రసాద్, రంజిత్, గ్రేస్ మిషన్ ఐటీఐ ప్రిన్సిపాల్ హరీష్, గ్రేస్ మిషన్ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.



# వ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలి
## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**మహిళలు తయారు చేసే సామాగ్రికి బ్రాండింగ్ కల్పించేందుకు ప్రణాళికలు**

**సంక్రాంతి కంటే ముందు మహిళలకు వ్యాపార నైపుణ్యంపై 2 రోజులు వర్క్ షాప్**

**మహిళా మార్ట్, మహిళ శక్తి అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

*ఖమ్మం, డిసెంబర్ 18, ప్రభాత వార్త:*

వ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా మార్ట్, ఇందిరా మహిళ శక్తి అమలుపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలతో సమన్వయం చేసుకుంటూ స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే సామాగ్రిలను అమ్మేందుకు మహిళా మార్ట్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని, స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే ప్రొడక్ట్ ప్యాకింగ్, వాటికి బ్రాండింగ్ కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు. మహిళా మార్ట్ లో విక్రయించే సామాగ్రి నాణ్యతతో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వివిధ స్వశక్తి సంఘాల మహిళలు తయారు చేసే వస్తువులు విక్రయించే విధంగా మహిళా మార్ట్ తయారు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకంగా తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద మండలాల్లో వ్యాపారాలు నిర్వహించే మహిళా సంఘాలకు వ్యాపార విస్తరణ, లాభార్జనపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సంక్రాంతి కంటే ముందు మన జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా యూనిట్లు ఏర్పాటు చేసిన 300 మహిళలకు అకౌంటింగ్ , వ్యాపార నైపుణ్యాలపై రెండు రోజుల పాటు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శక్తి యూనిట్ లో గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచనా సరళి వచ్చే విధంగా వర్క్ షాప్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యాపారాలు చేసే సమయంలో ఎటువంటి అనుమతులు తీసుకోవాలి, పన్నులు ఎలా చెల్లించాలి మొదలు అంశాలు కూడా మహిళలకు వివరించాలని అన్నారు. తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు తెలియజేయాలని అన్నారు. మండలాల్లో బాగా నడవని యూనిట్లను గుర్తించి వాటిని బాగు చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ఇలాంటి అంశాలపై ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. గ్రామ స్వభావం ఏంటి, ఎటువంటి సామాగ్రి కొంటారు వంటివి ఆలోచించి వ్యాపారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి. ఓ. సన్యాసయ్య, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరుద్దీన్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.






# పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు :జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఇందిరా మహిళా డెయిరీ గవర్నింగ్ బాడీ ఏర్పాటుకు రూల్స్ సిద్ధం చేయాలి**

**విద్యార్థులకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

*ఖమ్మం, డిసెంబర్ 18, ప్రభాత వార్త :*

పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిర మహిళా డెయిరీ, హాస్టళ్లలో చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ స్థాపన, పాడి పశువుల యూనిట్లకు 250 లబ్దిదారుల ఎంపిక, వివిధ అంశాల్లో అధికారులు బాగా పని చేశారని కలెక్టర్ అభినందించారు. పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండల కేంద్రాలలో బి.ఎం.యూ.ల ఏర్పాటుకు సంబంధించిన ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు వచ్చే సమయం కంటే ముందే స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటులో భాగంగా పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కోసం ఎంపిక చేసిన లబ్దిదారుల వివరాలు సంబంధిత కార్పొరేషన్ కు అందజేసి సబ్సిడీ, బ్యాంకు లింకేజ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఇందిరా మహిళా డెయిరీ కు ఒక గవర్నింగ్ బాడీ ఏర్పాటుకు రూల్స్ తయారు చేయాలని అన్నారు. జిల్లాలోని ఇతర కోఆపరేటివ్ సంస్థలతో కంపేర్ చేసుకుని ఎలా ఉండాలో ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చలికాలం నేపథ్యంలో పిల్లలకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని, దోమ తెరలు, చలికాలంలో విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు, బ్లాంకెట్స్ అందుబాటులో ఉంచాలని, స్నానానికి వేడి నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, సురక్షిత త్రాగు నీరు సరఫరా కోసం ఆర్వో ప్లాంట్, ఫిల్టర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని, డ్రైనేజీ మరమ్మత్తు ఏదైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహారం అంశంలో చిన్న పొరపాటు జరిగినా తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని, ఆహార భద్రత, స్టోరేజీ వంటి అంశాలలో చిన్న తప్పు కూడా జరుగవద్దని కలెక్టర్ అధికారులకు తెలిపారు. సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ..ఇందిరా మహిళా డెయిరీ కి సంబంధించి 500 పాడి పశువులను 250 యూనిట్లు గా గ్రౌండ్ చేసేందుకు లబ్దిదారుల ఎంపిక పూర్తి చేశామని, వివిధ కార్పొరేషన్ల ద్వారా లబ్దిదారులకు లక్షా 40 వేల రూపాయల సబ్సిడీ , 60 వేల బ్యాంకు లింకేజీ రుణం మంజూరు చర్యలు తీసుకున్నామని అన్నారు. మండల కేంద్రాల్లో బి.ఎం.యూ. ఏర్పాటు కోసం టెండర్ల ప్రక్రియ జరుగుతుందని అన్నారు. జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలలో ఏ వసతులు లేవో పరిశీలించి, అక్కడ ఉన్న నిధులతో కనీస సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరుద్దీన్, టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్, పశు సంవర్ధక శాఖ, మిషన్ భగీరథ డి.ఈ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# నిర్దేశిత గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**సిఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**

*ఖమ్మం, డిసెంబర్ 18, ప్రభాత వార్త :*

నిర్దేశిత గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని మిల్లర్లు, రెవిన్యూ, సంబంధిత అధికారులతో సిఎంఆర్ రైస్ (వానాకాలం, యాసంగి 202324) డెలివరీపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్



మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో 202324 వానాకాలం పంట కింద 80 వేల 903 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరీకు గాను 69 వేల 592 మెట్రిక్ టన్నుల రైస్, యాసంగి పంటకు సంబంధించి 14 వేల 757 మెట్రిక్ టన్నుల ధాన్యం డెలివరీకు గాను 7 వేల 743 మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ చేయడం జరిగిందని, వానాకాలం, యాసంగి కలిపి జిల్లాలోని రైస్ మిల్లర్లు మరో 18 వేల 324 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరి చేయాల్సి ఉందని, వీటిని ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా అందించాలని అన్నారు.నాణ్యత లేని ధాన్యం ఉంటే రైస్ మిల్లులు తీసుకోవద్దని, అంతే తప్ప ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో నాణ్యమైన రైస్ పండుతుందని అన్నారు. ధాన్యం తూర్పార పట్టాల్సిన అవసరం ఉంటే తప్పనిసరిగా చేస్తామని, తూర్పార పట్టకుండా రైస్ మిల్లులకు ధాన్యం తరలిస్తున్న కొనుగోలు కేంద్రాల వివరాలు అందించాలని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణా సంబంధించి ఏ వాహనాలు ఏ సెంటర్ కు, రైస్ మిల్లులకు అలాట్ చేస్తున్నామో పక్కా సమాచారం ఉండాలని, రైస్ మిల్లర్, కొనుగోలు కేంద్రాల ఇంచార్జి, రవాణా కాంట్రాక్టర్ సమన్వయంతో పని చేస్తూ రవాణా ఇబ్బంది కాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, మిల్లర్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్.ఐలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కళాశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్,

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 18 ప్రభాత వార్త*

మున్సిపల్ కమిషనర్ తిదిగిగి గారితో కలిసి ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బుధవారం కళాశాల సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్నాక్స్ విద్యార్థులు స్వాగతం పలికారు. కమిషనర్ అక్కడ విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది రోజు వారి భోజనం ఎలా ఉంటుంది ఏమే మెనూ పెడుతు న్నారని అక్కడ విద్యార్థులతో కమిషనర్ గారు తింటూ అడగడం జరిగింది విద్యార్థినిలతో మాట్లాడుతూ ఎక్కడ ఎక్కడ నుంచి వచ్చి ఇక్కడ ఉండి చదువుకుంటున్నారు అనేది అడిగి తెలుసుకోవడం జరిగింది. మీకు వచ్చిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరేలా లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదవాలని మీరు పెట్టుకున్న లక్ష్యానికి అనుగుణంగా కష్టపడి దానిలో విజయం సాధించేలా కష్టపడి చదవాలని విద్యార్థులకు చెప్పడం జరిగినది






# నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు

## -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18:

సింగరేణి సంస్థ యాజమాన్యం సామాజిక బాధ్యతలో భాగంగా మణుగూరు ఏరియా సింగరేణి ప్రభావిత, పరిసర గ్రామాల్లోని నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా సింగరేణి ఆస్పత్రిలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి మందులు,



కంటి అద్దాలు అందజేసి మాట్లాడారు. మణుగూరు ఏరియా ప్రభావిత, పరిసర 25 గ్రామాలలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి కంటిజబ్బు బాధితులను 130 మందిని గుర్తించినట్లు తెలిపారు. ఇందులో 64 మందిని కంటి వ్యాదిగ్రస్తులను సికింద్రాబాద్ పుష్పగిరి ఆస్పత్రిలో ప్రభుత్వ వైద్యవిభాగం సౌజన్యంతో ఉచిత ఆపరేషన్లు చేయించినట్లు ఇందుకుగాను వారికి ఉచిత ៉రవాణ, భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైసీఎంవో మేరీకుమారి, సింగరేణి వైద్యులు డాక్టర్ శేషగిరిరావు, మణుగూరు ప్రభుత్వ ఏరియా అస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనీల్, నేత్ర వైద్యులు జి.సంజీవరావు, మాజీ సర్పంచ్ బాడిస సతీష్, సింగరేణి ఆస్పత్రి వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రిసభ్య కమిటీ ఏర్పాటు పట్ల హర్షం

### -ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18:




ఆర్టీసీలో పని చేస్తూ వివిధ కారణాలతో సర్వీస్ నుంచి రిమూవల్ కేసుల పరిశీలనకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇచ్చిన జీవోపై ప్రభుత్వ స్పష్టతను నివ్వాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావులు అన్నారు. మణుగూరు శ్రామీక భవన్‌లోబుధవారం నిర్వహించిన ఎస్‌డబ్ల్యూఎఫ్ కరీంనగర్ జోనల్ స్థాయి నాయకత్వ శిక్షణా తరగతుల్లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో 938 ద్వారా ప్రత్యేకించి ఏర్పాటైన త్రిసభ్య కమిటీ ద్వారా కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కమిటీలో కార్మిక సంఘాలను కూడా భాగస్వామ్యం చేయాలని కోరారు. ఏజే రమేష్, బాణాల రాంబాబు, గుండు మాధవరావు, కూరపాటి వెంకటరామారావు, తాటి సుధాకర్, కృష్ణారెడ్డి, సామ్యేలు, సరిత, శాంతకుమారి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18:



మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు బుధవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేసినట్లు, సంచులు,లోడింగ్ విషయంలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో జ్ఞానదాసు, కేంద్రం ఇంచార్జి సంతపురి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసిలకు దోమతెరలు పంపిణీ

పినపాక ప్రభాత వార్త డిసెంబర్ 18.



వలస ఆదివాసి ప్రజలకు పోలీసులు ఎప్పుడు అండగా ఉంటారని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివాసి గ్రామాలలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటే శ్వరరావు తెలియజేశారు. ప్రానిక్ హీలింగ్ ఫౌండేషన్ సహాయంతో సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ తో కలిసి అయన వలస ఆదివాసి గ్రామం అయినా పిట్టాతోగు గ్రామ ప్రజలకు బుధవారం దోమతెరలు పంపిణీ చేశారు. అనంతరం సిఐ వెంకటేశ్వరావు మాట్లాడుతూ చలికాలంలో అడవిలో జీవించే ఆదివాసీ ప్రజలు పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆదివాసి విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత చదువులు అభ్యసించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రానిక్ హీలింగ్ సభ్యులు ఎస్కే సొందు పాషా , పోలీస్ సిబ్బంది,ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటు ప్రాణం

### -మణుగూరు మున్సిపల్ కమీషనర్ బి.యాదగరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. భద్రయ్య

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18:




ప్రజాస్వామ్యానికి ఓటు ప్రాణం అని మణుగూరు మున్సిపల్ కమీషనర్ బి యాదగిరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య అన్నారు. మణుగూరు పట్టణంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మణుగూరు మున్సిపల్ కమీషనర్ బి యాదగిరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. భద్రయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ప్రాముఖ్యతనుపై అవగాహన పెంచుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. సమాజ అభివృద్ధికి ఓటు ఎంతో కీలకం అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తొలుత మణుగూరు పట్టణంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు అవగాహన ర్యాలీ చేసి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీ కృష్ణ, ఆర్ఐ లీలావతి, గోపీ, ఏపీఎం అహ్మదుల్లా, ఏఈ సత్యనారాయణ, సరిత, కోటేశ్వరరావు, రత్నాకర్, మధు, రవీందర్, నరేందర్ కళాశాలల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు,

## జీవనోపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లు

పినపాక,ప్రభాతవార్త డిసెంబర్ 18



బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రావు, కేటీఆర్ లు ప్రభుత్వం పై మాట్లాడు తున్న అవహేళన మాటలు వింటుంటే నక్కకు, నాగలోకానికి ఉన్న తేడా స్పష్టంగా కనిపిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండలాద్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు. మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం అయన అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల ప్రవర్తన వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు తమ జీవనోపాధి కోల్పోతున్నరని అయన అన్నారు. సి ఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక ఆటో డ్రైవర్ గా మారి ఉదయాన్నే కట్టె తుపాకి రాముడు లాగా మారి ఎన్ని వేషాలు వేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మరన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు వచ్చే ఎన్నికలలో ఎన్ని కుప్పిగంతులు వేసినా ప్రజలు విశ్వసించనని, బిఆర్ఎస్ నాయకుల వల్ల ఆటో డ్రైవర్లు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీని తిరస్కరించడం 100 ఖాయమన్నారు. కార్యక్రమంలో తోలెం అర్జున్,నవాతి శ్రీను,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన అటవీ శాఖ ఉన్నతాధికారులు

### కొత్తగా పోడు జరగకుండా,మొక్కలను సంరక్షించాలి

### అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

### సి సి ఎఫ్ బీమానాయక్

పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 18



అడవిలో ఎటువంటి కారణం చేత అయినా అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాలని,కొత్తగా పోడు జరగకుండా చర్యలు తీసుకుంటూ నర్సరీలలోని మొక్కలను సంరక్షించాలని చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (వరంగల్) అధికారి బీమా నాయక్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ తో కలిసి ఆయన బుధవారం మండల పరిధిలోని జానంపేట పరిధిలో గల దుగినేపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన నర్సరీని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లో గల అటవీశాఖ కార్యాలయంలో సిబ్బందితో అయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడవిలో ఎటువంటి అగ్ని ప్రమాదం జరగకుండా స్థానిక నివారణ చర్యలు తీసుకోవాలని,కొత్తగా ఏ ఒక్కరు అడవిని నరికి పోడు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అయన ఆదేశించారు. అదేవిధంగా జంతువులకి అడవిలో త్రాగునీటి వసతులను ఏర్పాటు చేయాలన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలలో పెంచే అన్ని రకాల మొక్కలను సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో మణుగూరు సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి మోహినూద్దీన్, ఇ బయ్యారం ఫారెస్ట్ అధికారి ఉపేంద్ర,సెక్షన్ అధికారులు,బీట్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాల వెనుక రేడియం స్టిక్కర్ తప్పనిసరి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు

పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 18.

రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రతి వాహనం వెనుక రేడియం స్టిక్కరింగ్ సూచిక తప్పనిసరిగా ఉండాలని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ట్రాక్టర్ ట్రాలీలకు ఇతర వాహనాల వెనుక రేడియం స్టిక్కరింగ్ ను వాహనదారులతో వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు రాత్రి వేళలో ప్రయాణం చేసేటప్పుడు తమ వాహనాలు వెనుక రేడియం స్టిక్కర్ వేయించడం వలన రిఫ్లెక్టింగ్ తో చీకట్లో ఉన్న వాహనాలు సైతం కనబడేలా ఉపయోగపడుతుందన్నారు. రైతులు రాత్రిపూట పశువులను సైతం రోడ్లమీద కు వదలొద్దని, రహదారులకు ఇరువైపులా వాహనాలను పార్కింగ్ చేసేటప్పుడు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## బొగ్గుగని కార్మికులకై రక్షణ చర్యలను పటిష్టం చేయాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కోల్ ఇండియాతోపాటు సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల రక్షణకై సంస్థ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ జాతీయ నాయకులు బొగ్గు పరిశ్రమల ఇంఛార్జ్, స్టాండింగ్ కమిటీ ఆన్ సేఫ్టీ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. దిల్లీలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన రెండేళ్ల తర్వాత స్టాండింగ్ కమిటీ ఆన్ ఏఫ్టీ సమావేశంలో మాట్లాడారు. గడిచిన రెండు సంవత్సరాలలో గని ప్రమాదాలలో 80మంది కార్మికులు మరణించారన్నారు. ప్రమాదాలను నివారించేందుకు కట్టుదిట్టమైన రక్షణ చర్యలను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గని ప్రమాదంలో మరణించిన కార్మికులకు నష్టపరిహారం పెంచాలని, మైనింగ్ ఏరియాల సరిహద్దుల్లో కంచెను ఏర్పాటు చేయాలని కోరారు. ఫించన్ ఫండ్ నష్టాల్లో కూరుకుపోకుండా వెంటనే చర్యలు చేపట్టాలని, సీఎంపీఎఫ్ కుంభకోణాన్ని సిబీఐ ద్వారా విచారణ జరిపించాలని. కార్మికుల కుటుంబాలకై ఏరియాలలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమంలో బాగంగా పాతక్వార్టర్ల బదులు నూతన నవీకరణ క్వార్టర్స్ను నర్మించేందుకు ఆదేశాలు జారీ చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి సారంగపాణి పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలపై 48 గంటల నిరవధిక సమ్మె



టేకులపల్లి, ప్రభాతవార్త:

గిరిజన ఆశ్రమ పాఠశాల లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర శాఖ పిలుపు మేరకు 48 గంటలు నెరవేదిక సమ్మె చేస్తున్నట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు..... గత 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు వెళ్లాలని నిర్ణయంలో భాగంగా ముందుగా 48 గంటలు నిరవధిక సమ్మె చేసి తర్వాత వారం రోజులు సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ నిరవేదిక సమ్మెకు వెళ్తామని తెలిపారు. అదేవిధంగా ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించాలని, ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం వెంటనే ఎం టి ఎస్ 1804 అమలు చేయాలని, 1804 మంది సి ఆర్ టి లను 61 సంవత్సరాలపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. 48 గంటల సమ్మె నోటీసును భద్రాచలం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ మేడంకు సమ్మె నోటీసును ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రవికుమార్, శేఖర్, జనార్ధన్, శ్రీను, సునీత తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకై పోరాటాలే శరణ్యం

అళ్లపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో టీపిటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు ఏర్పాటు చేసి అనంతరం మండల కమిటీ సమావేశంలో టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు బానోత్ బొజ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిపిటిఎఫ్ ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు రామాచారి జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు మాట్లాడుతూ వెట్టిచాకిరిని వ్యతిరేకిద్దాం సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉపాధ్యాయుల న్యాయమైన పోరాటాన్ని సమర్థిద్దాం మని అన్నారు. కేజీబీవీ యు ఆర్ ఎస్ సమగ్ర ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఈనెల 10 నుండి చేస్తున్న ఉద్యమానికి మద్దతిద్దామని వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారి వెంట నిలుద్దామని అన్నారు. కేజీబీవీ యు ఆర్ ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయమైన సమస్యలును పరిష్కరించాలని వారి తరఫున మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు కార్మికులు అన్ని వర్గాల ప్రజాస్వామ్యవాదులంతా వారికి మద్దతుగా నిలుస్తామని పిలుపునిచ్చారు.

## జీఎం కార్యాలయం ఎదుట ఇఫ్టూ ధర్నా



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇఫ్టూ ఆధ్వర్యంలో బుధవారం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బుధవారం ఇఫ్టూ రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో యూనియన్ జనరల్ సెక్రటరీ ఎండి.రాసుద్దీన్ ప్రసంగించారు. సింగరేణిలో పనిచేస్తున్న 30వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ప్రకటించిన రూ.5వేల బోనస్ను చెల్లించాలని, జెబీసీసీఐ నిర్ణయించిన హైపవర్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలోని అన్ని విభాగాల్లో 8గంటల పని, సీఎంపీఎఫ్, ఈఎస్ఐ, తదితర సౌకర్యాలను కల్పించాలని అన్నారు. రైల్వే ఔట్సోర్సింగ్, కోల్ట్రాన్స్పోర్టు, సులబ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. 2013 నుంచి కోల్ ఇండియాలో అమలవుతున్న హైపవర్ వేతనాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పును సైతం అమలు చేయడం లేదని, ఎన్నికల సందర్భంగా కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి విస్మరిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచి నాయకులు మహేందర్, సాయి, శ్రీనివాస్, సింగారపు శ్రీనివాస్, గణేష్, లక్ష్మణ్, రఘు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వెల్బేబీ షో పోటీలు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో బాగంగా ఏరియాలోని 24 కమ్యూనిటీ హాల్లో వెల్బేబీ షో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏరియా సేవా అధ్యక్షురాలు వీసం రమ, ఏరియా వైద్యశాల వైద్యురాలు శారద, ఎంవిటిసి మేనేజర్ మహేశ్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. సింగరేణి ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. సింగరేణి దినోత్సవం సందర్భంగా ఉద్యోగుల కుటుంబాలను సంబురాశ్చర్యాలతో నింపాలని వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో గెలుపొందిన చిన్నారులకు సింగరేణి డే సందర్భంగా బహుమతులను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ జివి మోహన్రావు, సినియర్ పీవోలు సాయిస్వరూప్, అజయ్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, సేవ సెక్రటరీ సులక్షణ, సేవా సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

## బొగ్గు,టిప్పర్ వాహనాలకు అనుమతి లేదు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందు పట్టణంలోకి బొగ్గు, టిప్పర్ వాహనాలకు అనుమతులు లేవని గమనించాలని ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు. బుధవారం పట్టణంలోని పలు కూడల్లోల, ప్రధాన రహదారులలో వాహనాల అనుమతి లేదంటూ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు, టిప్పర్ లారీలకు అనుమతి లేదని బొగ్గులోడ్తో వచ్చే వాహనాలు కరెంట్ ఆఫీస్, లలితాపురం, ఓసీ క్రాస్రోడ్, డీబ్లాక్, సీహెచ్పీ చేరుకోవాలని తెలిపారు. అదే మార్గంలో తిరిగి వేళ్లాలని సూచించారు. అంతే కాకుండా ఇతర బారీ వాహనాలు సైతం ఉదయం 8గంటల నుంచి రాత్రి 10గంటల వరకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలను ఎవ్వరూ అతిక్రమించినా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్, నాగేశ్వర్రావు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు )టేకులపల్లి మండల నిర్మాణ జనరల్ బాడీని జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మూడు బిచ్చు . ఈసం మహేష్ మాట్లాడుతూ... తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐఎఫ్టియు) టేకులపల్లి మండల నిర్మాణ జనరల్ బాడీని ఈనెల 22 వ తారీఖున ఆదివారం టేకులపల్లి లో నిర్వహిస్తున్నామని ఈ జనరల్ బాడీకి గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనీ జయప్రదం చేయాలని వారు కోరారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికిని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని అన్నారు. అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం ఈరోజు విస్మరించిందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే అంతా వరకు కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం ఆందోళన బాట చేపట్టకు ముందే వారి సమస్యలను పరిష్కరించి చిత్తశుద్ధిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంపన్న .బాబు .లక్ష్మయ్య. ఎర్రయ్య .జనక ప్రసాద్ .తరియా. మాడే వెంకటేశ్వర్లు. నరేందర్ రాజు . పాల్గొన్నారు.

## ఏఐకేఎంఎస్ రాష్ట్ర క్లాసులను జయప్రదం చేయండి.



టేకులపల్లి, ప్రభాతవార్త

అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్)తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 20,21లలో మహబూబా బాద్ జిల్లా గార్ల మండలకేంద్రంలో నిర్వహిస్తున్నందున ఈ క్లాసులను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హర్జ్య పిలుపు నిచ్చారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి అధ్యక్షత రాష్ట్ర క్లాసులు జరుగుతుందని అన్నారు. వ్యవసాయరంగ పరిస్థితి అనే అంశాన్ని అఖిల భారత రైతు. కూలీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు.ఐక్య రైతాంగ ఉద్యమాల ఆవశ్యకత అనే అంశాన్ని సిపిఐ(ఎంఎల్) ఎన్డి రాష్ట్ర నాయకులు కే. గోవర్దన్.రైతాంగ ఉద్యమ స్థితి కర్తవ్యాలు అనే అంశాన్ని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య. కౌలు రైతులు వ్యవసాయ కూలీల స్థితి గతులు అనే అంశాన్ని ఏఐకేఎంఎస్ ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణలు బోధిస్తారని తెలిపారు. ఈ క్లాసులని టి పి టి ఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ ప్రారంభిస్తారని అన్నారు. 20,21 గార్ల లో జరుగు రాష్ట్ర క్లాసులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు భూక్య నర్సింగ్ , భిక్యా, లచ్చు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలు కుట్టు మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

**యాకూబ్‌పాషా,మస్తాన్‌వలీ**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లను పొందడానికిగాను జిల్లాలోని మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా, నాయకుడు మస్తాన్‌వలీ తెలిపారు. బుధవారం భద్రాచలంలో స్థానిక ముస్లిం నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.... ఈ యొక్క పథకానికి ధరఖాస్తు చేసుకోవాలంటే 18 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగి, ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి కార్డుతో పాటు కనీస విద్యార్హత 5వ తరగతి కలిగి ఉండాలన్నారు. తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉండాలని, ఇవి



రెండూ లేని వారు గ్రామీణ ప్రాంతాలలోని వారైతే రూ.1.50లక్షల లోపు, పట్టణ ప్రాంతాలలో రూ.2 లక్షల లోపు ఆదాయ ధృవీకరణ పత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి పొంది ఉండాలన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలు, లేదా తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా టైలరింగ్ కోర్సులో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యతనివ్వబడుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళలు తమ పాస్ పోర్టు ఫోటోతో డిసెంబర్ 31లోపు టీజీవోబీఎంఎంఎస్. సీజీజీ.జీవోవి.ఇన్ అనే వెబ్సైట్‌లో తమ వివరాలను ఏదైనా నెట్ సెంటర్ లేదా ఎండ్రైడ్ మొబైల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ ప్రక్రియ అనంతరం హార్డ్ కాపీలను డౌన్లోడ్ చేసుకొని సంబంధిత ధృవీకరణ పత్రాలను జతపరచి నవభారత్ ఏరియాలోని జిల్లా కలెక్టరేట్ నందు గల మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందించాలన్నారు. ఈ అవకాశాన్ని మైనార్టీ వర్గాలకు చెందిన ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద మైనార్టీ మహిళలకు, విడాకులు పొందిన వారికి, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాధలకు తొలి ప్రాధాన్యత కల్పించబడుతుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక మైనారిటీ నాయకులు రబ్బానీ, ఇబ్రహీం, ఖాజా మస్తాన్, ఇలియాస్, సరాదీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాల్లో పునాదిలోనే విద్యబలపడడానికి ఉద్దీపకం దోహదం

## -గిరిజన పిల్లలను కూడా మీ పిల్లల భావించి చక్కటి విద్య అందించాలి
## -విద్యాధికారులు, ఉపాధ్యాయులతో ఐటిడిఏ పీవో బీ.రాహుల్ సమావేశం

*భద్రాచలం, ప్రభాతవార్త :*

నిర్మాణం చేపట్టే భవనం గట్టిగా ఉండాలంటే పునాది అనేది పటిష్టంగా నిర్మించినట్లే గిరిజన పిల్లల చదువు అభివృద్ధి చెందాలంటే విద్య యొక్క పునాది బలపడడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, మీ పిల్లలను ఏ విధంగా చదివించుకుంటున్నారో గిరిజన పిల్లలను కూడా మీ పిల్లల భావించి చక్కటి విద్య అందించాలని, ఆ దిశగా స్పెషల్ ఆఫీసర్లు, కాంప్లెక్స్ హెచ్ఎం లు, ఎస్ సి ఆర్ పి లు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం రాత్రి ఐటిడిఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల ప్రత్యేక అధికారులు, ఏటీడీఓలు, హెచ్ఎం, ఎస్సీ ఆర్పీలతో ఉద్దీపకం వరకు బుక్స్ గిరిజన విద్యార్థిని విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుల పనితీరు మరియు పదవ తరగతి ఫలితాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థిని, విద్యార్థుల యొక్క చదువు అనేది పటిష్టంగా ఉండాలంటే ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న పిల్లలపై సరఫరా చేసిన ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు ఓనమాలలో వెనుకబడ్డ పిల్లలపై శ్రద్ధ చూపి వర్క్ బుక్ కంప్లీట్ అయ్యేవరకు పిల్లలకు నేర్పిస్తూనే ఉండాలని, పాఠశాలలో నేర్చుకున్నది ఇంటి వద్ద రాసుకున్న హోంవర్క్ ను ఉపాధ్యాయులు తప్పనిసరిగా చూడాలని,పాఠశాలల్లో ప్రత్యేక క్యాంపయింగ్ నిర్వహించి పిల్లలకు విద్య పట్ల మక్కువ కలిగేలా చూడవలసిన బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని, ఆదివారం మినహాయించి ఇతర సెలవు రోజుల్లో కూడా



పిల్లలకు స్పెషల్ తరగతులు తీసుకోవాలని, ఐదవ తరగతి వరకు చదివే పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్స్ చదివి దానిలోని పదాలు రాసేల వారికి అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాల పని దినాలలో మాత్రం ఏ ఒక్క ఉపాధ్యాయుడు గైర్హాజరు కాకూడదని తప్పనిసరిగా పిల్లలపై శ్రద్ధ చూపి, విద్యాబుద్ధులు నేర్పించాలని ,జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లలు 100 శాతం పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్స్ చదివే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీ ఈ ఆర్పి మరియు హెచ్ఎం ల పరిధిలోని జిపి పాఠశాలలను సందర్శించి పిల్లల యొక్క చదువు ఏ విధంగా జరుగుతున్నది గమనిస్తూ ఉండాలని, కొత్త మెనూ ప్రకారం ఆహారం అందుతున్నది లేనిది చూడాలని ,ప్రతి పాఠశాల పరిధిలో మిషన్ భగీరథకు సంబంధించిన మంచినీరు సరఫరా అవుతున్నదని తప్పనిసరిగా ఆ నీటిని వేడి చేసి చల్లబరిసిన తర్వాతనే పిల్లలకు అందించాలని, పిల్లలు డ్రాప్ అవుట్ కాకుండా చూడవలసిన బాధ్యత మీ పైన ఉందని, తల్లిదండ్రులు వచ్చిన పిల్లలు ఎవరిని ఇంటికి పంపకూడదని, సెలవు రోజుల్లో కాకుండా ప్రతిరోజు ప్రధానోపాధ్యాయులు టీచర్లు అందరూ స్థానికంగానే ఉండాలని, ఎవరైనా టీచర్లు సెలవు పెడితే హెచ్ఎం అనుమతి తీసుకొని వెళ్లాలని, అది కూడా ముఖ్య సందర్భాల్లో మాత్రమే టీచర్



సెలవు పెట్టాలని, హెచ్ఎం పూర్తిస్థాయి బాధ్యత తెలుసుకోవాలని అన్నారు. ఎస్ సి ఆర్ పి లు పనితీరు మెరుగుపరుచుకోవాలని, జిపిఎస్ పాఠశాలల్లో ఉద్దీపకం వర్క్ బుక్స్ అమలు తీరు పిల్లల యొక్క బోధన పద్ధతి రిపోర్టు తయారుచేసి పంపించాలని, వేదిక్ మ్యాథ్స్ తరగతులు ఫర్ఫెక్ట్ గా నడవాలని వేదిక్ మ్యాథ్స్ తరగతి జరిగే ముందు రోజు సాయంత్రం 6 7 8 తరగతి పిల్లలకు లెక్కలకు సంబంధించిన తరగతి నిర్వహించాలని, పోయిన వారం డివిజన్ చేసుకొని టీచర్లు కూడా వేదిక క్లాసులో కూర్చుని గణితం సబ్జెక్టు వినాలని అన్నారు. పదవ తరగతి పిల్లల వందరోజుల యాక్షన్ ప్లాన్ పటిష్టంగా నిర్వహించాలని, స్పెషలాఫీసర్లు హెచ్ఎంలు బి సి డి గ్రూప్ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని, పాఠశాల నుండైనా ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, స్పెషల్ ఆఫీసర్లు, ఏసీఎంఓ రమణయ్య, రాములు, ఏటీడీవోలు జహీరుద్దీన్,సత్యవతి, చంద్రమోహన్ ,జిసిడిఓ అలివేలు మంగతాయారు,వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఎస్సీఆర్పిలు పాల్గొన్నారు.

# -జాతర విజయవంతానికి భక్తులు సహకరించాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర విజయవంతం అయ్యేందుకు అమ్మవారి భక్తులు సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి తెలిపారు, అమ్మవారి జాతరకు మొక్కుబడులుగా ధన రూపేణ, ధాన్యరూపేణ, వస్తు రూపేణ, మొక్కులు చెల్లించుకుని దేవాలయ కమిటీకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

# సుధా హెర్బల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:*

సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివాసీ కుటుంబాలకు బుధవారం రగ్గులు పంపిణీ చేశారు. మండల పరిధిలోని సున్నంబట్టి సమీప దిబ్బగూడెం గ్రామంలోని 40 ఆదివాసీ కుటుంబాలకు ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ళ సుధారాణి చేతుల మీదుగా రగ్గులు అందజేశారు. ప్రస్తుతం చలిగాలులు విపరీతంగా వీస్తూ చలితీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ఆదివాసీ ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా తనవంతుగా వీటిని పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. అదే విధంగా వారికి పలు ఆరోగ్య సలహాలు అందజేశారు.

# రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన టిడిపి నాయకులు



*దమ్మపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త:*

ఎన్టీఆర్ ఘాట్ విషయంలో రాజ్‌గోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం జరిగిన సమావేశంలో నాయకులు ఎండి వలీపాషా, గడ్డిపాటి సత్యంలు మాట్లాడుతూ తెలుగు జాతికి వెలుగు తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని ఆయనను కదిలించాలని చూస్తున్న మీకు త్వరలోనే తగిన శాస్తి చేస్తారని అన్నారు. టిడిపి మద్దతుతో గెలిచారని అది మీరు గుర్తుంచుకొని మాట్లాడాలని అన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ

*దమ్మపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త:*



మత్తుపదార్ధాల నివారణపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో దమ్మపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయి కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్దాలకు ఎవరూ బానిసలు కాకుండా ఉండటానికే ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. గంజాయి సేవించినా, గంజాయి సరఫరా చేసినా పోలీస్‌లకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాగైనా కేటీఆర్ ను జైలులో పెట్టాలనే కుట్ర

**- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు**

జూలూరుపాడు, డిసెంబర్ 18 - (ప్రభాతవార్త):



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యక్తిగత ఇమేజ్ ను డెబ్బతీసేలా ప్రభుత్వం దాడికి దిగుతోందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకుల లకావత్ గిరిబాబు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ పై కుట్ర, కక్షపూరిత చర్యలు చేపడుతుందన్నారు. ఆయన మాట్లాడుతూ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.. గడచిన కాంగ్రెస్ ఏడాది పాలనలో అన్ని ఘటనల్లోనూ కేటీఆర్ ను ఇరికించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఎలాగైనా కేటీఆర్ ను జైలులో పెట్టాలని రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తోందని ఎన్ని అక్రమ కేసులు బనాయించినా.. ఎలాంటి విచారణకైనా కేటీఆర్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉక్కు పాదం: ఎస్సై బాదావత్ రవి

జూలూరుపాడు, డిసెంబర్ 18 - (ప్రభాతవార్త):




మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉక్కు పాదం మోపుతా మనీ ఎస్సై బాధావత్ రవి హెచ్చరించారు బుధవారం ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు రావాలని అత్యవసర సమయాలలో వంద నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు పేకాట మట్కా లాంటి జూదాలు ఆడిన గుట్కా గంజాయి తదితర అక్రమ వ్యాపారాలు చేసేవారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు సహకరించాలన్నారు మెరుగైన సమాజం కోసం మీడియా మిత్రులు తమ వంతు సహకారం అందించాలని ఆయన పేర్కొన్నారు

## ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ సిలిండర్ అందజేత

జూలూరుపాడు, డిసెంబర్ 18 - (ప్రభాతవార్త):



కాకర్ల జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలకు హెచ్ఎం సంజీవ్ రావు ఆధ్వర్యంలో మిర్యాల రమేష్ సహకారంతో కొర్నా రమేష్, రవిలు పదో తరగతి వ తరగతి విద్యార్థులకు స్నాక్స్ తయారు చేయడం కోసం నైట్ తరగతుల నిర్వహణ కొరకు ఒక గ్యాస్ సిలిండర్, స్టవ్, రెగ్యులేటర్, పైప్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంజీవ రావు, శ్రీనివాస్ రావు, శంకర్, శ్రీనివాస్ రావు, ఖాజా మియా, మాధవి, మిర్యాల రమేష్ పాల్గొన్నారు

## అయ్యప్పస్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ టౌన్, డిసెంబర్ 18 - (ప్రభాతవార్త):



పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పూజలు చేశారు. బుధవారం దేవాలయంలో పూజల అనంతరం జరిగిన స్వాముల ఇరుముడి కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అయ్యప్పదీక్ష ఎంతో పవిత్రమైనదని, కఠోరమైనదని అన్నారు.

## సిసి రోడ్లు, ఎస్సీ స్మశాన వాటికకు నిధులు

## మంజూరు: మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి

కారేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త



కారేపల్లి గ్రామపంచాయతీ సిసి రోడ్ల నిర్మాణానికి అధిక మొత్తంలో నిధులు మంజూరు కావటం హర్షణీయమని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోని అన్నారు. వైరా ఎమ్మెల్యే కృషితో కారేపల్లి గ్రామపంచాయతీకి రెండు కోట్ల 67 లక్షల రూపాయల సిసి రోడ్లు, ఎస్సీ స్మశాన వాటికకు 25 లక్షల రూ. విలువగల సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ (టోనీ) మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో రోడ్లు సరిగా లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగ స్పందించిన ఎమ్మెల్యే సీసీ రోడ్లు మంజూరు చేయడం గ్రామాల అభివృద్ధికి శుభ సూచికమని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా వైరా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని అన్నారు. సమస్యలు మీవి పరిష్కారం మాది అనే రీతిలో అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలని అన్నారు.

## రికార్డులు పరిశీలించిన శిక్షణ ఎస్ఐ

కారేపల్లి, డిసెంబర్ 18 ప్రభాత వార్త




పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు స్వాగతం చేకూర్చే విధంగా విధులు నిర్వహించాలని కారేపల్లి ఎస్సై రాజారాం పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఎస్సైగా ఎంపికైన శిక్షణ ఎస్సై వి పవన్ కారేపల్లి పోలీస్ స్టేషన్కు వచ్చారు. సుమారు 30 రోజులపాటు పోలీస్ స్టేషన్లో విధులు, శాంతి భద్రతల పరిరక్షణ, ఇతర అంశాలపై శిక్షణ తీసుకోనున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజారాం శిక్షణ ఎస్ఐ పవన్ కు విధులకు సంబంధించిన ప్రతి ఒక్క విషయాన్ని క్షుణ్ణంగా తెలుపుతున్నారు. సంకట పరిస్థితులలో పోలీసు తీసుకునే నిర్ణయాలపైనే ప్రజల ప్రాణాలు ఆధారపడి ఉంటాయని అటువంటి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.

## కామేపల్లి వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ



కామేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ కళావతి బాయి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలో ఫార్మసీ వార్డుల ను పరిశీలించారు. చికిత్స పొందుతున్న పేషంట్లతో మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది పనితీరును సైతం అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని, సకాలంలో వైద్య సేవలు అందించే వైద్యులను సిబ్బందిని ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని అన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ చందు నాయక్, మండల వైద్యాధికారిణి డాక్టర్ నెల్లూరి వందన, డిపిఎం బి. కృష్ణ, ఫార్మసిస్ట్ సిరాజ్ బేగం, విజయ శంకర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్త శాతం నిర్ధారణ పరీక్షలు




వైరా, డిసెంబర్18, ప్రభాతవార్త:

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో న్యూలిటిల్ ఫ్లవర్ కాలేజ్ నందు విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి వారి యొక్క బ్లడ్ పర్సంటేజ్ని తెలియపరచడం జరిగింది. బ్లడ్ పర్సంటేజ్ తక్కువ ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లు, ఐరన్ సిరప్, ఓఆర్ఎస్ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, స్కూల్ కరస్పాండెంట్ పోతినేని భూమేష్ మాట్లాడుతూ గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్త పరీక్ష నమోదు క్యాంపు నిర్వహించడం మంచి కార్యక్రమం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్బాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకర్రావు, జెడ్సి వుండ్రు వరలక్ష్మి, గంగవరపు కిషన్, పుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఘోర రోడ్డు ప్రమాదం లారీ టైర్ క్రింద పడి విద్యార్థిని మృతి



వైరా, డిసెంబర్18, ప్రభాతవార్త:

వైరా రింగు రోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రఘునాధపాలెం కోయిచిలక గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న హర్షశ్రీ(16) స్పాట్లో చనిపోయింది. ద్విచక్ర వాహనంపై వెళుతూ చెత్త ట్రాక్టర్ను ఓవర్టేక్ చేసిన క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. దీంతో ఆమె లారీ చక్రాల క్రింద పడి నుజ్జునుజ్జయింది. మృతురాలు రఘునాధపాలెం మండలం గ్రామవాసిగా గుర్తించారు. వివరాల్లోకి వెళితే మేనమామ శ్రీకాంత్ పాఠశాలలో దింపి దుకు తిరిగి వస్తుండగా వైరా రింగు రోడ్డు నందు ట్రాక్టర్లు తప్పిం చబోయిన లారీకి తగిలి ద్విచక్ర వాహనం క్రిందపడి విద్యార్థిని మృతి చెందింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సిఎం కప్ బ్యాడ్మింటన్ సెలక్షన్లో రాష్ట్రస్థాయికి ఎంపిక

మిర్యాలగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

పాఠశాల స్థాయిలోనే క్రీడలలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈనెల 12 నుండిజిల్లాస్థాయిలో నిర్వహించిన సిఎం కప్ బ్యాడ్మింటన్ సెలక్షన్లో నల్లగొండ జిల్లా నుండి బాలబాలికలు వివిధ విభాగాల్లోరాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు డివైఎస్ఓ కుంభం నర్సి రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అండర్-15 బాలుర విభాగంలో టి.అక్షిత్రెడ్డి, వి.మణిశంకర్, ఎండి అలీ, సిహెచ్ సాయిశ్రీనివాస్, బాలికల విభాగంలో టి.లిల్లీగ్రేస్, డి.తేజస్విని, సిహెచ్ యశస్వినిలు ఎంపికైనట్లు తెలిపారు.

## శత వసంతాల ప్రారంభ సభను విజయవంతం చేయండి

### - సిపిఐ ఖమ్మం జిల్లా యువ నాయకులు మద్దోజు శ్రావణ్‌కుమార్ పిలుపు



*తల్లాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

ఈ నెల 26న ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ప్రారంభ సభను విజయవంతం చేయాలని సిపిఐ ఖమ్మం జిల్లా యువ నాయకులు మద్దోజు శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన తల్లాడలో మండల కార్యదర్శి ఓర్సు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో శ్రావణ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఈ సభకు తల్లాడ మండల వ్యాప్తంగా ఉన్న కార్మిక, కర్షక, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పువ్వాడ నాగేశ్వరరావు, మిగతా జిల్లా కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్లమోతు నరసింహారావు, తమ్మారపు వెంకటేశ్వర్లు, నాగమణి, స్వర్ణ, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## 24 వరకు ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పూర్తి చేయాలి

### - కార్యదర్శులకు ఆర్డిఓ రాజేంద్ర గౌడ్



*తల్లాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

ఈ నెల 24 వరకు ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పూర్తి చేయాలని కల్లూరు ఆర్డిఓ ఆర్.రాజేంద్రగౌడ్ విజ్ఞప్తి చేశారు. తల్లాడలో జరుగుతున్న సర్వేను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శులు ఉదయం గం.7.00ల వరకు సర్వేలో పాల్గొంటే వేగం పుంజుకుంటుందని, కార్యాలయాల వచ్చే సమయానికి సర్వేకు వెళితే లబ్దిదారులు ఉండరని, పంచాయితీ కార్యదర్శులు ఇప్పటికైనా ఉదయం గం.7.00 కెల్లా గ్రామాల్లో ఉండాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ళ క్రింద మంజూరైన ప్రతి లబ్దిదారుడికి సంబంధిత కార్యదర్శులు ఒక రోజు ముందే సమాచారమిచ్చి, సర్వే పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యం. చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, తల్లాడ పంచాయతీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రావడం లేదని వ్యక్తి ఆత్మహ త్య

*నేలకొండపల్లి, నవంబర్ 18 (ప్రభాతవార్త):*

భార్య కాపురానికి రావడంలేదని మనస్తాపం చెందిన పసుపులేటి రవి అనే వ్యక్తి ఎలుకల మందు తిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం చెరువుమాధారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెరువుమాధారం గ్రామంకు చెందిన పసుపులేటి రవి, భార్య ఉమా కు మధ్య కొంత కాలంగా విభేదాలు రావడంతో ఉమా పుట్టింటికి వెళ్ళిందని పోలీసులు చెప్పారు. దీంతో మనస్థాపం చెందిన పసుపులేటి రవి ఎలుకల మందు పేస్టు తినడంతో కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఒక ప్రయివేటు హాస్పిటల్ లో వైద్యం నిమిత్తం చేర్పించారని వారు చెప్పారు. బుధవారం రవి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు. మృతుడు రవికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య, భర్త మధ్య విభేదాలు కారణంగా, కొడలి కుటుంబ సభ్యల పై మృతుడి తల్లి పసుపు లేటి కోటమ్మ పోలీసులకు పిర్యాదు చేసారు . పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

## ఉపాధ్యాయుల ఆర్థిక సహాయంతో నోట్‌బుక్స్ వితరణ



*పెనుబల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చింతగూడెం గ్రామంలో ఎంపిపిఎస్ చింతగూడెం, ఎంపిపిఎస్ చింతగూడెం (హెచ్‌డబ్ల్యూ) పాఠశాలల ఉపాధ్యాయుల ఆర్థిక సహాయంతో బుధవారం రూ. 15 వేలు విలువగల నోట్‌బుక్స్‌ను వితరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ ఎస్. సత్యనారాయణ, కాంప్లెక్స్ హెచ్ఎం మోహన్‌రావులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మంచి దస్తూరి విద్యార్థులకు మంచి పఠనాశక్తిని పెంచుతుందని, చేతి రాత నుదుటి రాతను మారుస్తుందన్నారు. ఉపాధ్యాయులంతా మీ అభివృద్ధి కోసం ఎంతో గొప్పగా ఆలోచించి, మీలో పఠనాశక్తి, చేతి వ్రాత బాగుండాలని కృషి చేస్తున్నారని వారి ఆశయం నెరవేరాలంటే మీరు బాగా చదివి అభివృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎం బి. శ్రీనివాసరావు, వి. నాగేంద్ర, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదతరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం మహిళా శక్తి యూనిట్ల పైన రివ్యూ



*కల్లూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఉపాధి హామీ పథకం మహిళా శక్తి యూనిట్ల పైన డిఆర్‌డిఏ ఏపిడి పి. వెంకట రాజు, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్, టిఏలు బుధవారం రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో క్యాటిల్ షెడ్స్, అజోలా వర్మి కంపోస్టులు, కంపోస్ట్ తయారీ యూనిట్లు, పౌల్ట్రీ షెడ్స్, మహిళా శక్తి సంబంధించిన యూనిట్లు మార్చి వరకు చేయాల్సిన పనులను రివ్యూ చేశారు. ఈ సమావేశంలో ఏపిఎం వెంకట రామారావు, ఏపిఓ హేమమాలిని పాల్గొన్నారు.

## రాజ్ భవన్ మార్చ్ ఫాస్ట్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే



*సత్తుపల్లిడిసెంబర్ 18 ప్రభాత వా ర్త*

కేంద్రంలో ప్రధాని మోడీ, ఆదానీలు ఒక్కటై దేశ ప్రతిష్టను దిగజార్చుతున్నారని ఆదా నీ చేసిన కుంభకోణాలపై జెపిసి వేయాలని డిమాండ్ తో ఏఐసీసీ పిలుపుమేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులో జరిగిన రాజభవన్ మార్చ్ ఫాస్ట్ ర్యాలీలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు పాల్గొన్నారు. ప్రధాని మోడీ ఆదానీలు ఒక్కటై ప్రపంచ వేదికపై భారత ప్రతిష్టను దిగజార్చుతున్నారని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ సైనికులు దేశ ప్రతిష్ట కోసం పహారాగాల్సిన సందర్భం, ఈ విషయాలన్నీ వెలిగెత్తి సాటుతో ఆదానీ కుంభకోణాలపై జేపీసీ విచారణ జరపాలని డిమాండ్తో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్ భవన్ కు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఆదానీ కుంభకోణాలపై జేపీసీ విచారణపై బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు వైఖరిని కూడా స్పష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రముఖులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ లో వేంసూర్ విద్యార్థినికి ద్వితీయ స్థానం



*వేంసూర్.డిసెంబర్ 18,ప్రభాతవార్త.*

బుధవారం రోజు ఖమ్మం లో జరిగిన జిల్లా స్థాయి బయాలజీ టాలెంట్ టెస్ట్ లోని ఆంగ్ల మాధ్యమంలో, వేంసూర్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థిని సిహెచ్.భాష్య శ్రీ జిల్లా స్థాయి ద్వితీయ స్థానం సాధించింది.మరియు ఈనెల 28 న జరిగే రాష్ట్ర స్థాయి పరీక్ష కు ఎంపికైనది.తమ పాఠశాల విద్యార్థిని సాధించిన ఈ ఘనతకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి,మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## జెవిఆర్ డిగ్రీ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



*సత్తుపల్లి డిసెంబర్ 18 ప్రభాతవా ర్త*

సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నేషనల్ క్రిస్టియన్ వారు ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టదయానంద్ విజయకుమార్ సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ కుమార్ హాజరై క్రిస్మస్ సోదరీ సోదరీమణులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి ఈ సందర్భంగా కేక్ను కట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినం, జీవితం, నైట్ మట్టా దయానంద్ విజయకుమార్ క్రిస్మస్ సోదరీ సోదరీమణులకు వివరించారు. ఈ పండగ సందర్భంగా క్రిస్మస్ సోదరులందరూ సంతోషంగా జరుపుకోవాలని సుఖసంతోషాలతో ఉండాలని డాక్టర్ దయానంద్ కోరారు. ఈ కార్యక్రమంలో వాక్యవేత్త విజయ్ ప్రసాద్ రెడ్డి అలవాల కరుణాకర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదే చెన్నారావు పింగళి సామేలు ఎండి కమల్ భాష కౌన్సిలర్ కంటే నాగలక్ష్మి తోపాటు క్రిస్మస్ సోదరీమణులు హాజరైన వారిలో ఉన్నారు.

## జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడలలో వేంసూర్ విద్యార్థికి ప్రథమ స్థానం.

*వేంసూర్,డిసెంబర్ 18,ప్రభాతవార్త.*

గ్రామీణ క్రీడలలో భాగంగా బుధవారం రోజు ఖమ్మంలో జరిగిన సిఎం కప్ 2024 ఆటల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వేంసూరు కు చెందిన పదవ తరగతి విద్యార్థి షేక్. షరీఫ్ జిల్లా స్థాయి లాంగ్ జంప్ ప్రథమ స్థానం సాధించాడు. తమ పాఠశాల విద్యార్థి ఇంతటి ఘనతను సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థి షరీఫ్ ను అభినందించారు.



# అక్రమంగా నీటి చౌర్యం-పట్టించుకోని అధికారులు

**-గ్రామ పంచాయతీ బోరుబావికి**

**అక్రమంగా విద్యుత్ మోటార్ ఏర్పాటు**

*నేలకొండపల్లి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):* నేలకొండపల్లి గ్రామం నందు పంచాయతీ వారు ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోరు బావి నుంచి ప్రయివేట్ వ్యక్తులు బహిరంగంగా నీటి చౌర్యంకు పాల్పడుతున్నారు. అయినా గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది తమకు ఏమాత్రం పట్టనట్టుగా చోద్యం చూస్తున్నారు. గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన బోరు బావి నుంచి యధేశ్చగా నీటి చౌర్యం చేస్తున్నా గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బందిలో ఏమాత్రం చలనం కన్పించడం లేదు. గ్రామ పంచాయతీ వారి నిర్లక్ష్యం, అసమర్ధకు ఈ వ్యవహారం అద్దం పడుతో ంది. గ్రామం లోని 9వ వార్డులో ఒక



ప్రయివేట్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం ఏకంగా గ్రామ పంచాయతీ వారు ఏర్పాటు చేసిన బోరుబావికి కొందరు విద్యుత్ మోటార్ బిగించి బహిరంగంగా అక్రమంగా నీటి చౌర్యంకు పాల్పడటం పట్ల గ్రామంలో సర్వత్రా నిరసన వ్యక్తం అవుతోంది. గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ అక్రమ నీటి చౌర్యం జరుగుతున్నా గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ వారు స్పందించి అక్రమ నీటి చౌర్యంను అరికట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు దృష్టికి బుధవారం స్థానిక 'ప్రభాతవార్త' తీసుకుపోగా గ్రామ పంచాయతీ బోరుబావికి విద్యుత్ మోటార్ బిగించి అక్రమంగా నీటి చౌర్యంకు పాల్పడుతున్న వారి పై తప్పకుండా చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. ఈ మేరకు నీటి చౌర్యం చేస్తున్న వ్యక్తులకు నోటీసులు ఇస్తామని ఆయన చెప్పారు.

# రాజగోపాల్‌రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**-టిడిపి జిల్లా నాయకుడు**

**కొండబాల కరుణాకర్ డిమాండ్**

*నేలకొండపల్లి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):* హైదరాబాద్‌లో ఎన్‌టిఆర్ ఘాట్‌ను తొలగించి నూతన అసెంబ్లీ భవనాన్ని నిర్మించాలని కాంగ్రెస్ శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యానాల పై తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు కొండబాల కరుణాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. స్వర్గీయ ఎన్‌టిఆర్ పట్ల తప్పుడుగా వ్యాఖ్యానించిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. బుధవారం



నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో కొండబాల కరుణాకర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సహకారంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన విషయాన్ని కాంగ్రెస్ శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విస్మరించారని ఆయన అన్నారు. స్వర్గీయ ఎన్‌టిఆర్‌ను, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడును కించపర్చే విధంగా రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానాలు చేయడం బాధాకరమని ఆయన చెప్పారు. తప్పుడుగా వ్యాఖ్యానాలు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు తగిన బుద్దిచెప్పడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరెకట్ల కొండలరావు, నల్లమాసు మల్లయ్య, బండారు రాంబాబు, కోలేటి మస్తాన్‌రావు, వంకాయలపాటి పద్మ, తాటికొండ నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మల్లెంపాటి లహరిస్, అక్కినేని నాగేశ్వరరావు, వీసం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చంపుతానని బెదిరించిన..ఎనిమిది మందిపై కేసు నమోదు

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 18 - (ప్రభాతవార్త):* మద్యం సేవించి, మరణాయుధాలతో యువకుడి ఇంటికి వెళ్లి బెదిరించిన వ్యక్తులపై త్రీటౌన్ పోలీసు స్టేషన్లో బుధవారం కేసు నమోదు అయ్యింది. ఇందుకు సంబంధించిన వివరాలు త్రీటౌన్ పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.కొత్తగూడెం పట్టణ పరిధి హనుమాన్బస్తీకి చెందిన రౌడీషిటర్ చిన్న మరో ఏడుగురితో కలిసి హనుమాన్బస్తీ ప్రధాన రోడ్డు మెడెస్ మెడికల్ షాపు పక్కన రాత్రి 7 గంటల నుంచి మద్యం బాటిళ్ల పెట్టుకొని బహిరంగంగా మద్యం సేవిస్తారు. అయితే అటువైపుగా వెళ్లిన వారిని కూడా బెదిరింపులకు పాల్పడుతూ, మద్యం తాగుతున్నవమని పోలీసులకు ఫోన్ చేసి చెప్పండి, తానకు ఏమి కాదంటూ గట్టిగా అరుస్తూ స్థానికులను భయబ్రాంతులకు గురి చేస్తాడు. ఈ క్రమంలో పాతగొడువల నేపథ్యంలో అదే ఏరియాలోని నదీమ్ ఇంటి వద్దకు వెళ్లి చంపుతానని బెదిరింపులకు పాల్పడి. బైక్ హరన్స్, అరుపులతో అక్కడి స్థానికులు భయందోళన చెందుతారు. ఈ తంతగం అంతా కూడా సెల్ఫోన్లో రికార్డు చేసి బాధితుడు అదే రాత్రి జిల్లా ఎస్పీ కు పంపిస్తాడు. ఈ నేపథ్యంలో ఎంక్వరీ చేసిన పోలీసులు రౌడిషిటర్ చిన్నతో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని అమ్మకానికి తీసుకొని రావాలి



*కామేపల్లి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):* కామేపల్లి తహసిల్దార్ సిహెచ్ సుధాకర్ ,మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి కామేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ధాన్యాన్ని తూర్పార పట్టుకుని కనీస నాణ్యత ప్రమాణాలు పాటించి 17 శాతం తేమ వచ్చేవరకు ఆరబెట్టుకొని , ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏ ఇ వో బి.శ్రీ కన్య,రైతులు అజ్మీరా రాందాస్ నాయక్ , అజ్మీరా అర్జున్ , కొర్ర రా ములు, సీతారాములు, శివ పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

*బూర్గంపాడు, (ప్రభాతవార్త)* ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి శవమై దొరికాడు. బూర్గంపాడు మండల పరిధిలోని సంజీవరెడ్డి పాలెం గ్రామ శివారులో బుధవారం అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బూర్గంపాడు గ్రామపంచాయతీ పరిధిలోని గౌతపురం కాలనీకి చెందిన మారబోయిన రమేష్(50) అనే వ్యక్తి వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిన రమేష్ తిరిగి రాలేదు. బుధవారంసంజీవరెడ్డిపాలెం గ్రామ శివారులో రోడ్డు పక్కన పడి ఉన్న మృతుడిని గమనించిన స్థానికులు బాధిత కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పాల్వంచ సీఐ వినయ్ కుమార్, ఎస్ఐలు రాజేష్, నాగభిక్షం ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మృతుడి తలకు తీవ్ర గాయాలై ఘటన స్థలంలో మృతి చెంది ఉన్నాడు. మృతుడికి భార్య గంగ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సిపిఎం జిల్లా సభలకు తరలివెళ్ళిన సిపిఎం నేతలు



*నేలకొండపల్లి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):* సత్తుపల్లిలో జరుగుతున్న సిపిఎం జిల్లా మహాసభలకు బుధవారం నేలకొండపల్లి మండలం నుంచి దాదాపు 18మంది ప్రతినిధులు తరలి వెళ్ళారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభలలో ప్రధానంగా వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, కౌలు రైతుల సమస్యలు, రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు, పేదలకు ఇండ్లు, అర్హులైన వారికి పెన్షన్లు తదితర సమస్యల పై చర్చించి భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణను రూపొందించనున్నారని నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ స్థానిక విలేకరులకు తెలిపారు.

## భాస్వరం కరిగించుటపై రైతులకు అవగాహన



*కూసుమంచి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త) :* భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని మండల ఏవో రామడుగు వాణి అన్నారు. బుధవారం మండలంలోని రాజుపేట గ్రామంలో రైతులతో మాట్లాడుతూ ఆమె పలు సూచనలు చేశారు. ఈపీఎస్‌బీ ద్రావణాన్ని విత్తన శుద్ధితో నారుకట్టలు ముంచే పద్ధతి, ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతులలో ఏదో ఒకటి అనుసరించి వినియోగించవచ్చు అని, అప్పుడు భాస్వరం కరిగి మొక్కలకు అందుతుందని తెలిపారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుంచి 25లీటర్ల నీటిలో 500మిల్లీ లీటర్ల పీఎస్బీ ద్రావణం కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిముషాలు ముంచిన తరువాత నాటుకోవాలని సూచించారు. ప్రధాన పొలంలో వాడే విధానంలో 100కేజీల పశువుల ఎరువులో ఒకలీటరు పిఎస్‌బీ ద్రావణాన్ని కలిపి చల్లుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి సౌమ్య, పాల్గొన్నారు.

## అందుబాటులో అంటుమామిడి మొక్కలు



*కూసుమంచి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త) :* చేగొమ్మ ఉద్యాన నర్సరీలో మామిడి అంటు మొక్కలు అందుబాటులో ఉన్నాయని పాలేరు డివిజన్ ఉద్యాన వన అధికారిణి అపర్ణ తెలిపారు. . చేగొమ్మ నర్సరీలో బంగినపల్లి, తోతాపురి, హిమాయత్ తదితర రకాల మొక్కలు అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ మొక్కల వయస్సు 1నుంచి 2సంవత్సరాలు ఉండి 3 నుంచి 4 అడుగుల ఎత్తులో ఉన్నాయని, రైతులు మొక్క ఖరీదు రూ.40 చెల్లించి తీసుకెళ్లవచ్చని తెలిపారు.

# బిజెపి పాలనలో రాజ్యాంగానికి ముప్పు

**సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు రాఘవులు**



**సత్తుపల్లి డిసెంబరు 18 ప్రభాతవార్త**

కేంద్రంలో బిజెపి పాలన వల్ల 75 సంవత్సరాల చరిత్ర గల భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్ల గలుగుతుందని సిపిఎం జాతీయ నాయకులు పొలిటి బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆరోపించారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో ఆ పార్టీ 22వ జిల్లా మహాసభలు కు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై పై విధంగా అన్నారు. ఈ సభలకు ముందుగా పట్టణంలోని స్వర్గీయ రావి వీరా వెంకయ్య భవనం నుండి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు నాయకులు వందలాదిగా పట్టణంలో డప్పు వాయిద్యాలు కోలాటం నృత్యాలు ప్రదర్శన చేసుకుంటూ సభాస్థలకే చేరుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బివి రాఘవులు మాట్లాడుతూ పరాయి పాలన నుంచి దేశాన్ని రక్షించుకున్నామని బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చి బిజెపి కేంద్రంలో మతతత్వ రాజ్యాంగాన్ని తీసుకురావాలని చూస్తుందని ఆయన దుయ్యబట్టారు. పేదల పక్షానిలవాల్సిన ప్రభుత్వం పరిశ్రమలన్నీ కార్పొరేట్ శక్తులుగా ఉన్నటువంటి ఆదాని లకు దోషి పెడుతున్నారని రాఘవులు ఆరోపించారు. జెమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదకరమని దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి పాలన కోసమే మోడీ ఈ జమిలి ఎన్నికల తెరపైకి తీసుకొస్తున్నారని రాఘవులు దుయ్యబట్టారు. ప్రజల కోసం పోరాడే పార్టీ సిపిఎం అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాల్లో పార్టీ మహాసభ లు నిర్వహిస్తున్నామని పార్టీ భవిష్యత్తులో తీసుకోవలసినటువంటి నిర్మాణాత్మకమైనటువంటి విధానాలపై తీర్మానాలు చేయటం జరుగుతుం దని ఆయన అన్నారు. కేంద్రంలో రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపిని గద్దె దించడానికి గత ఎన్నికల్లో కాంగ్రెస్తో చేతులు కలిపామని ఈసందర్భంగా తమ్మినేని గుర్తుచేశారు. కేంద్రంలో నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతుల్ని ఇబ్బంది పెట్టడానికి బిజెపి ప్రయత్నాన్ని సాగనివ్వలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో ఎన్నికల ముందు చేసిన వాగ్దానాల్లో మహిళల కోసం ఒక్క ఫ్రీ బస్సు వాగ్దానం తప్ప మిగతా వాగ్దానాలు అమలు కాలేదని తమ్మినేని అన్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ సాయిబాబా పార్టీ నాయకులు పోతినేని సుదర్శన్ రాష్ట్ర, జిల్లా, నలుమూల నుంచి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.




# విద్యార్థుల ఆంగ్ల పరిజ్ఞానం దశల వారీగా పెరిగేలా చర్యలు

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆంగ్లంలో మాట్లాడేందుకు విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి**

**విద్యార్థులలో భయం, మొహమాటం తొలగించాలి**

**వి కెన్ లెర్న్ అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్**

**ఖమ్మం, డిసెంబర్ 18, ప్రభాత వార్త**



విద్యార్థులకు ఆంగ్ల పరిజ్ఞానం దశల వారీగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం నాడు తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్షిప్ కలెక్టివ్ ప్రతినిధులు ఖమ్మం జిల్లాలో వి కెన్ లెర్న్ కార్యక్రమం అమలవుతున్న మామిళ్ళగూడెం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొణిజర్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లిపాడు లను తనిఖీ చేసి విద్యార్థుల పురోగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లో వి కెన్ లెర్న్ అమలుపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు, ఆంగ్లం మాట్లాడటం లో విద్యార్థుల పురోగతి, పాఠశాల టైం టేబుల్, తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 34 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 6వ, 7వ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సును విద్యార్థులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకునేలా చూడాలని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ లో విద్యార్థుల పురోగతి పరిశీలిస్తూ ఉండాలని, విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడుకునేలా మనం వారిని ప్రోత్సహించాలని అన్నారు.విద్యార్థులు నమ్మకంతో ఆంగ్లంలో సునాయసంగా మాట్లాడేందుకు చాలా సమయం పడుతుందని, విద్యార్థుల స్థితి గతులను ప్రతి క్వార్టర్ కు పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మనవంతు కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు కాన్సెప్ట్ అర్థమయ్యేలా బోధన జరగాలని, క్లాస్ లో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహిస్తూ వారు కూడా ఆంగ్ల భాష మాట్లాడేలా చూడాలని అన్నారు. విద్యార్థులు తప్పులు మాట్లాడినా వెంటనే కరెక్ట్ చేయాల్సిన అవసరం లేదని, ముందు భయం, మొహమాటం లేకుండా విద్యార్థులు మాట్లాడడం ముఖ్యమని, విద్యార్థులలో నమ్మకం కలిగితే భాష నేర్చుకోవడం ఎక్కువ సమయం పట్టదని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, అకడమిక్ మానిటరింగ్ అధికారి కే. రవి కుమార్, తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్ షిప్ కలెక్టివ్ ప్రతినిధులు పవిత్ర, అస్ర, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హద్దు మీరిన ఆక్రమణ





**రెండు రాష్ట్రాల సరిహద్దు గ్రామాల్లో " చెరువుచిచ్చు**

**ఓ తాసిల్దార్ బరితెగింపు నిర్వాకం!**

**పంచాయతీలో ఉన్న ఒక్క చెరువు మాయం!**

**సత్తుపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త**

ఆంధ్ర పాలకుల చేతుల్లోంచి స్వరాష్ట్రం సాధించుకోవటానికి దాదాపు 50 ఏళ్ళు పట్టగా అదే తరహాలో సరిహద్దుల్లో ఉన్న చెరువుని ఆక్రమించుకున్న ఆంధ్ర వారి చర నుంచి సాధించుకోవటానికి తెలంగాణలోని ఓ గ్రామ వాసులు పడరాని పాట్లు పడుతున్న సంఘటన వెలుగు చూసింది. వార్త దినపత్రిక తోపాటు పలు పత్రికలు సైతం వరుస కథనాలు ప్రచురించినప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోకుండా కళ్ళు మూసుకోవడంతో ఈ వివాదం ఎటు దారి తీస్తుందోనని ఆ ప్రాంత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని చింతంపల్లి గ్రామం తెలంగాణలోని సత్యనారాయణపురం గ్రామ వాసులు మధ్య ఎనుక కుంట చెరువు ఓ ఆగాదాన్ని లేపుతుంది. దీనికి అంతటికీ గతంలో ఇక్కడ పనిచేసిన ఓ తహసీల్దారు కాసులకు కక్కుర్తి పడి ఏకంగా ఆంధ్ర ప్రాంతం వాసులకి దొంగ పట్టాలి ఇచ్చి కట్టబెట్టారు.ఆనాడు ఈ ప్రాంతం కు చెందిన ఒకరిద్దరూ అండదండలతో లక్షల రూపాయలు చేతులు మారడంతో ఓ తాసిల్దార్ బరితెగింపుతో ఆంధ్ర ప్రాంతం వారికి భూ పట్టాలు ఇవ్వడం జరిగింది. సత్తుపల్లి మండలం పాకలగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో ఉన్న ఏనుకకుంట చెరువుసర్వే నంబరు 133 లో దాదాపు 36 ఎకరాలు విస్తీర్ణం కాగా దొంగ పట్టాలు ఇవ్వటంతో చెరువు శిఖంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన చింతంపల్లి గ్రామవాసులు వాల్టాచట్టానికి విరుద్ధంగా బోర్లు వేసుకొని, విద్యుత్ మోటార్ల అమర్చి వరి, మొక్కజొన్న, పామాయిల్ వివిధ రకాల పంటలు వేసుకొని సాగు చేస్తుండటంతో నేడు ఆ చెరువు ఐదు ఎకరాలకు మాత్రమే పరిమితమైంది. పూర్వకాలం నుండి తెలంగాణ ప్రాంత వాసులకు సాగునీటి ఆధారంతో ఈ వెనకగుంట చెరువు కింద దాదాపు1000 ఎకరాల విస్తీర్ణంలో పంటలు వేసి రైతులు పండించుకుంటూ వస్తున్నారు. గ్రామపంచాయతీలో ఉన్న ఈ ఒక్క చెరువు సైతం సాగునీటికి ఆధారంగా ఉన్నది అనుకుంటే ఓ తాసిల్దారు లక్షలు రూపాయలు దోచుకొని మా రైతులు పొట్టకొట్టాడని పై గ్రామ వాసులు వాపోతున్నారు. పూర్వం నుండి మా ప్రాంత పరిధిలో ఉన్నటువంటి ఈ చెరువు ఆంధ్ర ప్రాంతానికి చెందిన చింతంపల్లి వాసులు దొడ్డి దారిన దొంగ పట్టాలతో ఆక్రమించుకున్న అనుభవిస్తున్న వారి నుండి స్వాధీనం చేసుకోవటానికి సత్యనారాయణపురం వాసులు ఆందోళన చేపట్టి స్వాధీనం చేసుకుంటామని శపథం చేస్తున్నారు. రెండు రాష్ట్రాల ప్రాంతాల సరిహద్దు పై రెండు గ్రామాల మధ్య ఈ ఏనుగుకుంట చెరువు చిచ్చు ఆంధ్రావారైన బీసీలు కాగా తెలంగాణకు చెందిన ఎస్టీ గిరిజనుల మధ్య ఈ పోరు బాటకు ఈ రెండు వర్గాలకు చెందినవారు కాలు దువ్వుతున్నట్లు ఆ ప్రాంత వాసుల నుండి తెలిసింది. ఈ రెండు గ్రామాల మధ్యవివాదం తలఎత్తకుండా అధికార యంత్రాంగం మైన రెవెన్యూ, నీటిపారుదల శాఖల వారు అప్రమత్తమై ఆదిలోనే నివారించితే పై గ్రామాల వారు ప్రశాంత వాతావరణంలో ఉంచిన వారవుతారని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# 20 నుంచి ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సమ్మె



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీ నుంచి 21వ తేదీ (48 గంటలు) ఐటిడిఏ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపట్టడం జరుగుతుందని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు పీ.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న 2100 మంది కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు మినిమ్ టైం స్కేల్ (హైకోర్టు తీర్పు మేరకు) వర్తింపజేయాలని, 61 సంవత్సరాల వరకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు అందించాలని, 6 నెలలుగా అందని వేతనాలను వెంటనే అందించాలని, రెన్యూవల్ కానీ తెలుగు, హిందీ భాషా పండితుల కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను వెంటనే రెన్యువల్ చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

# పంచాయితీ కార్మికుల జీతాలు తక్షణమే విడుదల చేయాలి -బీఎస్పీ



*చర్ల, ప్రభాతవార్త :*

చర్ల మండలంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయం నందు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల ఇంచార్జ్ సామల ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్, పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్, నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ హాజరయ్యారు. పార్టీ మండల అధ్యక్షుడు చల్లగుండ్ల సతీష్ చౌదరి మాట్లాడుతూ మల్టీ పర్పస్ వర్కలను పర్మినెంట్ చేస్తామని,జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడుస్తున్నా ఆ హామీల ఊసెత్తకుండా ఉండడమే కాకుండా గత మూడు నెలలుగా జీతాలు కూడా చెల్లించడం లేదని దుయ్యబట్టారు.భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 22(1) ప్రకారం కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల కల్పన నేరమని తక్షణమే మల్టిపర్పస్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. చర్ల మండలానికి కూడా ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చారని, అవి కూడా ఏమాత్రం నిర్వహించలేదని మండిపడ్డారు. ఆర్ఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు ఇస్తానని చెప్పారని డిగ్రీ కాలేజ్ నిర్మిస్తానని ఐటిఐ కాలేజ్ ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి మరిచారని విమర్శించారు. తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం నిర్మించి ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేఖ విధానాలను ఎండగడతామని పేర్కొన్నారు.

# ముత్యాలమ్మ జాతర పనులు షురూ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం 9.05 నిమిషాలకు వేదపండితుల మంత్రోచ్చరణాల నడుమ గ్రామస్తులు, ముత్తైదువులు, గ్రామకమిటీ సమక్షంలో ముహూర్తం రాట ఏర్పాటు చేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి దుమ్ముగూడెంలోని శ్రీముత్యాలమ్మ జాతరను 9 రోజుల పాటు భక్తుల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అమ్మవారి 23వ జాతర ఫిబ్రవరి 03,2025వ తేదీ నుంచి 11.02.2025 వరకు నిర్వహించుటకు శుభముహూర్తం నిర్ణయించి జాతర తేదీలను ప్రకటించారు. బుదవారం ముహూర్తపు రాట ఏర్పాటుతో జాతర పనులు ప్రారంభం అయినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి తెలిపారు. శుభ సూచికంగా ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయంను శుద్ధి చేసి గ్రామపొలిమేరలు కట్టుట, అమ్మవారి ప్రధాన రావిచెట్టు దగ్గర శుభ్రపరుచుట, మొదటిగా ఆలయ ప్రాంగణంలో భక్తులు ఆస్వాదించేలా ముత్తైదువుల ఆధ్వర్యంలో పూలమొక్కలను నాటారు.

# అంగన్వాడీ టీచర్ ను సన్మానించిన గ్రామస్తులు



*కారేపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త*

సింగరేణి మండలం పేరుపల్లి గ్రామపంచాయతీ జమ్మలపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్ నాగారపు డేగమాంబను బుధవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గత 31 సంవత్సరాలుగా అంగన్వాడీ టీచర్ గా పనిచేసే ఇటీవల పేరుపల్లి గ్రామానికి డేగమాంబ బదిలీ అయ్యారు. కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో చిన్నారుల సంరక్షణ తోపాటు గ్రామస్తులతో మమేకమై విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించిన టీచర్ తీరును నేతలు ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సాలువతో ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు. సన్మాన గ్రహీత డేగమాంబ మాట్లాడుతూ గ్రామస్తులు తనపై చూపిన ఆదరణను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. గ్రామస్తులు కుటుంబ సభ్యురాలు గానే భావించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ వీరభద్రం బాటయ్య రాంబాబు పాయం నారాయణ విజయబాబు అంజయ్య వెంకన్న జోగమ్మ సుమలత పార్వతి అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లు మృతి తీరనిలోటు

*కామేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పడిగ వెంకటేశ్వర్లు ( 55) హఠాన్మరణం తీరనిలోటని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. వెంకటేశ్వర్లు మృతదేహంపై పూలమాలవేసి బుధవారం నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. వెంకటేశ్వర్లు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, గట్టి కొప్పుల నారాయణరెడ్డి, రుద్ర హనుమంతరావు, వట్టి శ్రీనివాస్ రెడ్డి, బజ్జూరి శ్రీనివాస్ రెడ్డి, రెడబోతు సత్తిరెడ్డి పాల్గొని మాజీ సర్పంచ్ పడిగ రామయ్య కుమారుడు పడిగ వెంకటేశ్వర్లు మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు.

# ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

*కామేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*

సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న బోధన బోధ నేతర ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వి. శ్యాంసుందర్, జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎస్ ఎస్ సి ఎ లో పనిచేస్తున్న కేజీబీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది న్యాయపరమైన సమస్యల కోసం దాదాపు 13 రోజులుగా సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం వారి సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ ఎస్ ఏ లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ టైం స్కేల్ ఇచ్చి వారి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేయాలని, రెన్యువల్ పద్ధతిని తొలగించాలని, మహిళలకు 27 లీవులు, చైల్డ్ కేర్ లీవ్ ఇవ్వాలని. కేజీబీవీల్లో మహిళా వార్డెన్, వాచ్మెన్ పోస్టులు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కేజీబీవీలు పూర్తిస్థాయి భౌతిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.నాగు, డి. దేవేందర్ ,మోహన్ రావు,రత్న కిరణ్,సంజీవరెడ్డి ,సీతారాం రెడ్డి , సీఆర్పీలు, చందూలాల్, సక్రం ,మోహన్, రమేష్, సూరిబాబు,బాలాజీ, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, చిప్పలపల్లి రఘుపతి పాల్గొన్నారు

# కేజీబీవీలో విద్యార్థినిలకు రగ్గులు పంపిణీ

*కామేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త :*

కామేపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలకు తెలంగాణ అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి రగ్గులను బుధవారం పంపిణీ చేశారు. మెస్ ఛార్జీలు 40 శాతం పెంచడం, కాస్మోటిక్స్ ఛార్జీలు పెంచడం వలన హాస్టల్లో ఉంటున్న బాలబాలికలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు.శీతాకాలంలో హాస్టల్లో ఉన్న విద్యార్థులు చలికి ఇబ్బందుల పడవద్దని ప్రభుత్వం రగ్గులను సరఫరా చేసిందన్నారు. అందులో భాగంగా పాత లింగాల గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ లోని బాలికలకు వాటిని గోపాల్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి జి.వెంకట్, గింజల నరసింహారెడ్డి, దమ్మా లపాటి సత్యనారాయణ, రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# క్రీస్తు జననం అన్ని వర్గాలకు సంతోషం

*కారేపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త*



క్రీస్తు జననం ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజలకు సంతోషాన్ని కలిగించిందని ఏజీ సీఎం చర్చి పాస్టర్ ఎం ఏలియా అన్నారు. సింగరేణి మండలం చింతలపాడు గ్రామంలో క్రిస్మస్ ఆరాధన బుధవారం పాస్టర్ జాన్ వెస్లీ అధ్యక్షతన జరిగింది ఈ క్రిస్మస్ ఆరాధనలో పాస్టర్ ఎం ఏలియా గారు దైవ వర్తమానం తెలుపుతూఎక్కడ చూసినా జాతి మత కుల బేధము లేకుండా అన్ని వర్గాల వారు సామాన్య ప్రజలు మొదలుకొని రాజకీయ నాయకుల వరకు ప్రభువైన ఏసుక్రీస్తు పుట్టుకను గూర్చి మాట్లాడుకునే దిశలో మనం ఉన్నామన్నారు. క్రీస్తు పూర్వం 500 సంవత్సరాల క్రితమే గౌతమ బుద్ధుడు చెప్పినట్లు ఆధారాలు ఉన్నాయి అలాగే వేమన కూడా చిత్రమెంత చిన్నది కన్నది కుమారుని దాత్రినేలే విశ్వదాభిరామ వినరవేమ అని వ్రాయ పడిందన్నారు. ఏసుప్రభు భూలోకంలో 2023 సంవత్సరాల క్రితం భూలోకములోనికి ప్రభువైన యేసుక్రీస్తు పరిశుద్ధునిగా భూలోకంలో అవతరించి సర్వ మానవాళి కొరకై తన ప్రాణమును పెట్టి రక్తమును కార్చి మూడవ దినమున తిరిగి లేచిన యేసయ్య ద్వారానే మోక్షము వెళ్తారని బైబిల్ చెబుతున్నది ఆయన యందు విశ్వాసము ఉంచుతారో వారందరికీ రక్షణ కలుగునన్నారు. ఈ క్రిస్మస్ ఆరాధనలో పాస్టర్ థామస్ పాస్టర్ సత్యపాల్ పాస్టర్ సైమన్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు పేదలకు వస్త్రాలను బహుకరించారు

# మండల వ్యాప్తంగా రోడ్లకు మహర్దశ

*కారేపల్లి,డిసెంబర్ 18( ప్రభాతవార్త)*

ఎమ్మెల్యే చొరవతో సింగరేణి మండలానికి భారీ ఎత్తున నిధులు మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు హర్షం వ్యక్తం చేశారు.ఎంఎన్ఆర్ ఈజిఎస్ కింద కారేపల్లి మండలానికి 8 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సిసి రోడ్లు మంజూరుతో కారేపల్లి మండల వ్యాప్తంగా రోడ్లకు శాశ్వత పరిష్కారం దక్కిందని అన్నారు.ప్రత్యేకించి వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందిని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో దశలవారీగా సిసి రోడ్లు మంజూరయ్యాయని అన్నారు.స్మశాన వాటికకు సైతం నిధులు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు.మండలాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే వడివడిగా ముందుకెళ్తున్నారని,ప్రజలు పనిచేసే ప్రభుత్వానికి బాసటగా నిలవాలని ఆయన అన్నారు.

# ఘనంగా జాతీయ మైనార్టీ హక్కుల దినోత్సవ వేడుకలు



*కారేపల్లి,డిసెంబర్ 18 ప్రభాతవార్త*

జ్రాతీయ మైనార్టీ హక్కుల దినోత్సవాన్ని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీలు ఘనంగా జరిపారు.మండల మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ... మైనార్టీ కమ్యూనిటీల హక్కులను పరిరక్షించడానికి,ప్రోత్సహించడానికి యేటా డిసెంబర్ 18న జాతియ మైనారిటీ హక్కుల దినోత్సవం జరుపుకుంటారని అన్నారు.మైనారిటీల స్థితిగతులను మెరుగుపరచడం వారి జాతీయ భాష, మత,సాంస్కృతిక గుర్తింపు గురించి అవగాహన కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. అన్ని వర్గాల మధ్య మతసామరస్యం,పరస్పర గౌరవం అవగాహన పెంపొందించడం దీని యొక్క ప్రాథమిక లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి యాకూబ్ అలీ,అనీఫ్,మజీద్ పాష,షఫీ,అతిక్,తదితరులు పాల్గొన్నారు.